


## కన్నులపండువగా అమావాస్య ఉత్సవం

శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం అమావాస్య ఉత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను కన్నులపండువగా అలంకరించి పూజలు నిర్వహించి గ్రామోత్సవానికి తీసుకువచ్చారు. పుర వీధుల్లో స్వామిఅమ్మవార్లు భక్తులకు కన్నులపండువగా పురవీధుల్లో దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయన ఇఓ ఎస్వి. నాగేశ్వరరావు, ఎసి మల్లికార్జున ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గాపురంలో జింక మృతి

పాలసముద్రం, జూన్ 5 ప్రభాతవార్త



పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీ చెలమరాజు ఇల్లు గ్రామ సమీపంలో బుధవారం ఒక జింక మృతి చెందింది. వనదుర్గాపురం పంచాయతీ పరిసరాల్లోని అటవీ ప్రాంతాన్ని కొద్దిరోజుల క్రితం ఎవరో నిప్పుపెట్టడంతో అడవి మొత్తం కాలిపోయింది. ఈ క్రమంలో అటవీలోని జింకలు, అడవిపందులు గ్రామంలోకి మంచినీళ్లకోసం వస్తుండేవి. ఇలా వచ్చిన జింకను గ్రామంలోని కుక్కలు వెంబడించడంతో జింక పొలాల్లోకి పరుగెత్తుతూ కంచెకు కొమ్ములు తగిలి పడిపోయింది. ఈ విషయాన్ని గ్రామస్తులు ఫారెస్ట్ బీట్ఆఫీసర్ సుభాషిణికి సమాచారం అందించడంతో ఆమె వచ్చి ప్రథమ చికిత్స చేసింది. కొద్దిసేపటి తరువాత జింక మృతిచెందడంతో పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

### ఎన్నికల్లో అనూహ్య విజయంతో

# టిడిపి శ్రేణుల్లో జోష్!

**ప్రజల ప్రభుత్వ మంటూ విశ్వాసం**

**పదవుల కోసం ఎదురుచూపులు**



తిరుపతి, జూన్ 5ప్రభాతవార్త:

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఉమ్మడి చిత్తూరుజిల్లాతోబాటు తిరుపతి జిల్లాలోని నియోజకవర్గాల్లో తెలుగుదేశంపార్టీకి అనూహ్యవిజయాన్ని చేకూర్చింది. చిత్తూరు జిల్లాలో ఐదు నియోజకవర్గాలు, తిరుపతి జిల్లాలో ఏడునియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు (ఒక్క తిరుపతిలో జనసేన అభ్యర్థి)తప్ప మిగిలిన చోట్లంతా టిడిపి అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచారు. తిరుపతిలో జనసేన పార్టీ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు 60,255 ఓట్ల మెజార్టీతో ప్రత్యర్థి భూమన అభినయ్‌రెడ్డిపై గెలిచారు. చంద్రగిరి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి పులివర్తినాని 1,43,667 ఓట్లతో గెలిచారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి 1,21,565ఓట్లతో , వెంకటగిరి నియోజకవర్గంలో కురుగొండ్ల రామకృష్ణ 1,04,938ఓట్లతో, సత్యవేడు నియోజకవర్గం నుండి కోనేటి ఆదిమూలం 85,471ఓట్లతో, గూడూరు అసెంబ్లీలో పాశం సునీల్‌కుమార్ 1,02,675ఓట్లతో, సూళ్ళూరుపేట నియోజకవర్గంలో నెలవల విజయశ్రీ 1,11,048ఓట్లతో ప్రత్యర్థులైన వైసిపి అభ్యర్థులపై విజయం సాధించారు. ఈ విజయం పూర్తిగా ప్రజల విజయంగా ఆయా పార్టీల నేతలు, కార్యకర్తలు అభివర్ణించారు. ప్రజాప్రభుత్వం ఏర్పాటవుతోందని తెలుగుతమ్ముళ్ళు కూడా ఒకింత దీమా వ్యక్తం చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు తప్ప మిగిలిన పార్టీ అభ్యర్థులందరూ ఓడిపోయారు. అయితే గత ఐదేళ్ళ వైసిపి పాలనతో, ప్రభుత్వం తీరుతో,ప్రజావ్యతిరేకతతో విసిగిపోయిన ప్రజలు తమ ఓటుతో తీర్పునిచ్చారు. కూటమికి అనూహ్యఫలితాలు వచ్చాయి. భారీ ఎత్తున మెజార్టీ కూడా చేజిక్కించుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో 30ఏళ్ళ తరువాత ఇప్పుడు టిడిపి అభ్యర్థి పులివర్తినాని భారీ మెజార్టీతో గెలిచారు. ఇంత మార్పుకు జగన్‌పై వ్యతిరేకతతోబాటు జిల్లా మంత్రులు, వైసిపి ఎమ్మెల్యేల అవినీతిఅక్రమాలు, ప్రజలకు చేరువకాకపోవడం వంటివి కారణంగా చెప్పవచ్చు. చంద్రబాబు సొంతజిల్లాలో ఇంత భారీ మెజార్టీతో అభ్యర్థులు గెలవడంతో ఇందుకు పార్టీ శ్రేణులు కార్యకర్తలు, నేతలు కలసి దాదాపు మూడునెలలుగా కష్టపడి పనిచేయడమే ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ప్రజల కోసం ఈ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని .పార్టీ విజయానికి కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కూడా వాదన వినిపిస్తున్నారు. పార్టీలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పించాలని తమ గొంతు వినిపిస్తున్నారు. మరీ పార్టీలో కోవర్టులుగా ఉన్న వారిని సాగనంపాలని కార్యకర్తలు తమతమ ఎమ్మెల్యేల వద్ద గోడు వినిపిస్తున్నారు. మరీ రానున్న రోజుల్లో చంద్రబాబు సొంత జిల్లాలో పార్టీ కోసం కష్టపడిపనిచేసిన వారికి తగిన గుర్తింపు ఎలా ఇస్తారనేది ప్రతిచోటా చర్చమొదలైంది.

# నవ సమాజ నిర్మాణానికి ముగ్గురు ప్రజా ప్రతినిధులు

**నూతనంగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెడుతున్న**

**గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ మురళీమోహన్, డాక్టర్ థామస్‌లు**



ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ కె.మురళీమోహన్, డాక్టర్ వివన్ థామస్

చిత్తూరు, జూన్ 5 ప్రభాతవార్త:

రాజకీయాల్లో ఏ మాత్రం పరిచయం లేని సమాజానికి ఎదో చేయాలనే లక్ష్యంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో అభిమానం చురగొన్న ముగ్గురు నాయకులు అసెంబ్లీలో అడుగెడుతున్నారు. చిత్తూరు నుండి ఎమ్మెల్యేగా విజయం సాధించిన గురజాల జగన్మోహన నాయుడు, పూతలపట్టు నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ మురళీమోహన్, గంగాధర నెల్లూరు నుండి ఎమ్మెల్యేగా సత్తా చాటిన వివం థామస్‌లు యువతరం ప్రజాప్రతినిధులుగా అసెంబ్లీలో ప్రజా సమస్యలపై గళమెత్తడానికి సిద్దం అవుతున్నారు. వీరి ముగ్గరి కుటుంబాలకు ఇప్పటి వరకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు. పెద్దల చాటు బిడ్డలుగా ఇప్పటి వరకు పెరిగిన వీరు స్వయంకృషితో సమాజంలో ఎదిగి ఒకొక్క రంగంలో ఒకొక్కరు గుర్తింపు తెచ్చుకొన్నారు. ఆ గురింపుతో పాటు రాజకీయ రంగ ప్రవేశం చేసి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైతే సమాజానికి మరింత సేవ చేయవచ్చునని నిర్ణయించిన వీరు ఇటీవల జరిగిన ఎన్నికల క్షేత్రంలో తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థులుగా పోటీ చేసి ఎమ్మెల్యేలుగా విజయం సాధించి అసెంబ్లీలోకి అడుగుపెట్టనున్నారు. గుడిపాల మండలం కోలావూరు గ్రామంలో గురజాల చెన్నకేశవులునాయుడు, గురజాల రజనిలకు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు 1983 జనవరి 15న జన్మించాడు. తండ్రి గురజాల చెన్నకేశవులునాయుడు చిత్తూరులో వ్యాపారం చేస్తుండటంతో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు చిత్తూరులోని కింగ్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో టెన్త్ వరకు విద్యనభ్యసించారు. తండ్రి గురజాల చెన్నకేశవులునాయుడు అనారోగ్యం రీత్యా తప్పనిసరి పరిస్థితుల్లో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు కుటుంబ ఆర్థిక లావాదేవిలు చూసుకోవడం కోసం తండ్రి వ్యాపారమైన ఫౌల్ట్రీ రంగంలోకి అడుగుపెట్టారు. అక్కడి నుండి 2003 సంవత్సరంలో కర్నాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు వెళ్ళి కన్‌స్ట్రక్షన్ రంగంలో రాణించి అనంతరం ఎమ్మెల్యే గురజాల రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నత స్థానానికి ఎదిగారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడుకు విద్యారంగంపై వున్న మక్కువతో గీతాంజలి ఒలంపియాడ్ స్కూల్‌ను స్థాపించారు. అలాగే కుల, మత, వర్గ రహిత సమాజ మార్పుల కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం జెజెఎం ఛారిటబుల్ ఫౌండేషన్‌ను స్థాపించి అన్ని వర్గాల ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. మరింత ప్రజాసేవ చేయాలనే ఆకాంక్ష కలుగడంతో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు ఎన్నికల బరిలో నిలిచి ఎమ్మెల్యేగా విజయం సాధించి చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో గళం విప్పడానికి సిద్ధం అవుతున్నారు. పూతలపట్టు మండలం గొడుగుచింత గ్రామంలో 1979 ఆగస్టు 1న కలికిరి అన్నయ్య, కలికిరి ధనమ్మ దంపతులకు ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీమోహన్ జన్మించారు. స్థానికంగా పాఠశాల విద్యను పూర్తి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మురళీ మోహన్ ఉన్నతచదువులు తిరుపతి ఎస్వీయూనివర్సిటీలో అభ్యసించారు. ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ జర్నలిజంలో పిజి, కామర్స్ విభాగంలో పిజి, పిహెచ్‌డి చేసి సామాజిక స్పృహతో సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పరితపిస్తుండేవారు. ఈ క్రమంలో జర్నలిస్టుగా వృత్తి ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీమోహన్ ఎపియుడబ్ల్యుజె యూనియన్ లీడర్, ఇండియన్ జర్నలిస్టు యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్‌గా విధులు నిర్వర్తించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ పరిస్థితుల్లో సమాజంపై తనకు వున్న స్పృహతో రాజకీయాల్లోకి ప్రవేశిస్తే మరింత సేవ చేయవచ్చునని భావించిన ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీమోహన్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పూతలపట్టు నియోజకవర్గం నుండి పోటీ చేసి విజయం సాధించారు. పూతలపట్టు నుండి ఎమ్మెల్యేగా విజయం సాధించిన డాక్టర్ కె.మురళీమోహన్ పూతలపట్టు నియోజకవర్గ ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కరించడానికి నడుం బిగిస్తున్నారు. కార్వేటినగరం మండలం అల్లగుంట గ్రామంలో జ్ఞానప్రకాష్, రాణి దంపతులకు డాక్టర్ వివన్ థామస్ 1974 జూన్ 26 జన్మించారు. ఎస్సీ సమాజిక వర్గానికి చెందిన డాక్టర్ వివన్ థామస్ స్థానికంగా చదువు పూర్తి చేసుకుని తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఎంఎస్సీ పూర్తి చేసి తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో టెస్ట్‌ట్యూబ్ బేబీ హాస్పిటల్ ఏర్పాటు చేశారు. అనతికాలంలోనే దేశ, వీదేశాల్లో డాక్టర్ వివన్ థామస్‌కు పేరుప్రఖ్యాతులు రావడంతో టెస్ట్‌ట్యూబ్ బేబీ హాస్పిటల్ సెంటర్లను విదేశాల్లో స్థాపించడం ప్రారంభించారు. డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో దేశ, విదేశాల్లో ఇప్పటి వరకు పిల్లలు లేని వారికి సుమారు 70 వేల మంది దపంతులకు టెస్ట్‌ట్యూబ్ బేబీ ద్వారా పిల్లలు పుట్టించి రికార్డు సృష్టించారు. మరింత సేవ చేయాలని భావించిన డాక్టర్ వివన్ థామస్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు.

### చంద్రబాబు రాష్ట్రాన్ని మరలా

# స్వర్ణాంధ్ర చేస్తారు



కుప్పం, జూన్ 5 ప్రభాతవార్త

ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు మరలా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర చేస్తారని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని రావణకాష్టం చేసిన జగన్‌కు బుద్ధి చెప్పిన ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆనాడు నిండు అసెంబ్లీలో నారా భువనమ్మ గురించి దారుణంగా, సంస్కారం లేకుండా మాట్లాడి పకపకా నవ్వారని నేడు భగవంతుడు జగన్‌చే కంట తడిపెట్టించారని పేర్కొన్నారు. అన్యాయంగా ప్రవర్తిస్తే దేవుడు కూడా చూస్తూ ఊరుకోడరన్నారు. ప్రజల కనుసైగతో వైఎస్సార్సీకి 11సీట్లు మాత్రమే మిగిలాయన్నారు. ఇప్పటికైనా జగన్ చేసిన తప్పులు, దుర్మార్గాల గురించి ఆలోచించుకోవాలని హితువు పలికారు. చంద్రబాబు పాలనలోనే రాజధాని అమరావతినగరం, రాష్ట్ర ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టులను పూర్తి చేస్తారన్నారు. కుప్పంలో సైతం చంద్రబాబుపై కుట్రలు పన్నడం, కార్యకర్తలపై కేసులు పెట్టారన్నారు. 14 ఏళ్లు సిఎంగా పనిచేసిన చంద్రబాబుపై బాంబులు వేస్తామన్నారని అలాంటి వాటిని చూస్తూ ఊరుకోమన్నారు. చంద్రబాబు కన్నెర్ర చేస్తే చర్యలు ఎలా ఉంటాయో ముమ్ముందు చూపుతామన్నారు. కార్యకర్తల ఒ ంటిపై చెయ్యేసిన వారి లెక్కలు సరిచేసి వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, రాష్ట్ర నేతలు డా॥ సురేష్‌బాబు, గోపీనాథ్,శాంతారాం, కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, నేతలు బాబు, విశ్వనాథనాయుడు, రవి, కన్నన్, ఆరు మ్రగం, అనసూయ, శివశంకర్, పిఎస్ సతీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

### సీన్ రివర్స్ అయిందే..

# ఏందబ్బా..



**- అయోమయం.. అంతర్మథనంలో వాలంటీర్లు**

**- అధికార పార్టీ నేతల మాటలతో బలైపోయారు**

పెళ్లకూరు, జూన్ 5 ప్రభాతవార్త

పెళ్లకూరు మండలంలో ఉన్న 216 మంది వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. వాలంటీర్ల విధులపై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. వారికి ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లు, ఫోన్లను ఎన్నికల అధికారుల వద్ద డిపాజిట్ చేసుకోవడం విదితమే. రాజీనామాలు చేసిన వాలంటీర్లు ఇక నేరుగా వైసీపీ తరపున ప్రచారానికి దిగారు. రాజీనామాలు చేసేందుకు ఇష్టపడలేదు కానీ మండల వైసీపీ నేతలు ఒత్తిడి చేసి మరీ రాజీనామాలు చేయించారు. వాలంటీర్లు ఉద్యోగులు కాదు. వారు గౌరవ వేతనానికి పనిచేస్తున్నారు. ఈ కారణంగా సర్వీస్ రూల్స్ వర్తించవు. అయితే ప్రజాధనాన్ని జీతంగా తీసుకుంటున్నందున రాజకీయ పార్టీలకు నేరుగా పనిచేయలేదు. రాజీనామాలు చేస్తే ఎవరికైనా పనిచేసుకోవచ్చు. వైసీపీ ప్రభుత్వం మళ్లీ వస్తేనే వాలంటీర్లను మళ్లీ నియమించుకుని పనిచేసే అవకాశం ఉండేది. కానీ ప్రభుత్వం మారింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాజీనామాలు చేసిన వాలంటీర్లను మళ్లీ తీసుకునే అవకాశం ఉండదు. పైగా గతంలో పని చేసిన లెక్కల్లో తప్పులు చూసి కేసులు పెడతారు. రాజీనామాలు చేయకుండా, వైసీపీకి పనిచేయకుండా ఉన్న వాలంటీర్లను మాత్రం కొనసాగిస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వరుసగా హామీ ఇస్తూ వచ్చారు. వాలంటీర్లకు రూ.50 వేల వరకు ఆదాయం వచ్చేలా చూస్తానని చెబుతున్నారు. రాజీనామాలు చేసిన వాలంటీర్లు ఎటూ కాకుండా పోయారు. ఇదే రాజకీయం అంటే మరి. అనవసరంగా తప్పిదానికి బలి కావాల్సి వచ్చిందని మండలంలోని వాలంటీర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పవన్‌కళ్యాణ్‌తో ఎమ్మెల్యేలు భేటీ



పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆరణి శ్రీనివాసులు, గెలిచిన ఎమ్మెల్యేలు

తిరుపతి కార్పొరేషన్, జూన్ 5, ప్రభాతవార్త

పవన్ కళ్యాణ్‌తో భేటీకి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సహా 20 మంది ఎమ్మెల్యేల హాజరైయ్యారు. పవన్ కళ్యాణ్‌కు ఆరణి శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ వారి లడ్డూ ప్రసాదంను పవన్ కళ్యాణ్‌కి అందజేసారు. భారీ మెజారిటీతో గెలిచావ్ అంటూ ఆరణి శ్రీనివాసులను భుజం తట్టి పవన్ కళ్యాణ్ అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఆరణి మధన్, ఆరణి జగన్‌లు జనసేన రాష్ట్రప్రధాన కార్యదర్శి నాగబాబును మర్యాదపూర్వకంగా కలిసారు.

# తెలుగుదేశంకు ఓట్ల సునామి!

**ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యతే: రికార్డు స్థాయి మెజారిటి**

శ్రీకాళహస్తి,జూన్ 5 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత నెల జరిగిన ఎన్నికల్లో పోల్ అయిన ఓట్లను మంగళవారం లెక్కించారు.ఈ లెక్కింపును 21 రౌండ్లలో నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శ్రీకాళహస్తిరూరల్, అర్బన్, ఏర్పేడు, రేణిగుంట,తొట్టంబేడు మండలాలున్నాయి. ఒక్కొక్క మండలంలో ఎక్కడా తగ్గలేదు. ప్రతి ఇవిఎం లెక్కింపుల్లోనూ తెలుగుదేశం ఆధిక్యతను ప్రదర్శిస్తూనే వచ్చింది,శ్రీకాళహస్తి రాజకీయ చరిత్రలో లేని మెజారిటిని తెలుగుదేశం పార్టీ సాధించింది. 2019 ఎన్నికల్లో వైకాపా 38 వేల మెజారిటి సాధిస్తే తెలుగుదేశం ఈ ఎన్నికల్లో దాన్ని మించి 43వేల మెజారిటి సాధించింది. 1989 నుంచి బొజ్జల కుటుంబం ఎన్నికల్లో పాల్గొంటుంది. అయితే గోపాలకృష్ణారెడ్డికి ఒక్కసారి 14వేల మెజారిటి వచ్చింది తప్ప మిగిలిన సార్లు 7వేలు మెజారిటితో మాత్రమే గెలుపొందే వారు. అయితే ఆయన తనయుడు ఈ సారి ఎన్నికల్లో నియోజకవర్గం చరిత్రలో లేని విధంగా 43వేల ఓట్లు మెజారిటి సాధించి నభూతో అన్నట్లు మార్చారు.

**ఒక్కొక్క రౌండ్‌లో మెజారిటి వివరాలు:**

శ్రీకాళహస్తి నియోజకవర్గం ఓట్ల లెక్కింపును 21 రౌండ్లుగా విభజించారు.మొదటి రౌండ్‌లో తెలుగుదేశం 4100 ఓట్లు సాధించగా వైకాపాకు 3176ఓట్లు వచ్చాయి. దాంతో ఆ రౌండ్లో తెలుగుదేశం పార్టీ 924 ఆధిక్యతతో తమ పయనం ప్రారంభం



అయ్యింది. రెండు రౌండ్లో దేశం 5101 ఓట్లు సాధించగా వైకాపా 3496 ఓట్లు సాధించగా దేశం 1605ఓట్లు మెజారిటి సాధించింది. ఇక మూడో రౌండ్లో దేశం 5509 ఓట్లు సాధించగా వైకాపా 3466 ఓట్లు సాధించగా మెజారిటి 2043 ఓట్లు దేశం సాధించింది. నాలగవ రౌండ్లో దేశం 6319 ఓట్లు సాధించగా వైకాపా 2696 ఓట్లు సాధించింది. దేశం మెజారిటి 3623 సాధించారు. ఐదవ రౌండ్లో దేశం 5804 సాధించగా వైకాపా 2149ఓట్లు సాధిస్తే దేశం మెజారిటి 3655 గానమోదైంది.ఆరవ రౌండ్లో దేశం 6008ఓట్లు సాధించగా వైకాపా 2636 సాధించగా దేశం మెజారిటి 3023గా నమోదైంది.ఏడవ రౌండ్లో దేశం 6723 ఓట్లు సాధించగా వైకాపా 2525 వచ్చాయి.మెజారిటి 4198 సాధించింది. ఎనిమిదవ రౌండ్లో దేశం 8022 సాధించగా వైకాపా 3877 సాధించగా 4145 మెజారిటి వచ్చింది. తొమ్మిదవ రౌండ్లో దేశం5239 ఓట్లు సాధించగా వైకాపా 4009 ఓట్లు సాధించారు.మెజారిటి 1230 వచ్చింది. పదవ రౌండ్లో దేశం 6784ఓట్లు సాధించగా వైకాపా 43 50 సాధించుకోగా మెజారిటి2434 సాధించింది. పదవకొండవ రౌండ్లో దేశం 6080 సాధించగా వైకాపా 4569 సాధించింది మెజారిటి 1491 వచ్చింది.12 రౌండ్లో దేశం 5797 రాగా వైకాపాకు 4304 ఓట్లు రాగా మెజారిటి 1493 వచ్చింది. 13 రౌండ్లో దేశం 4781 ఓట్లు సాధించగా వైకాపా 4272 రాగా మెజారిటి 509 వచ్చింది. 14వ రౌండ్లో దేశం 5148 రాగా వైకాపా 4277 సాధించగా మెజారిటి 871 సాధించింది. 15 రౌండ్లో 5569 ఓట్లు సాధించగా వైకాపాకు 4528 ఓట్లు సాధించగా మెజారిటి 1041 దేశం సాధించింది. 16 రౌండ్లో దేశం 5863ఓట్లు సాధించగా వైకాపా 4416 దేశం మెజారిటి 1447 వచ్చింది. 17 రౌండ్లో 6002 ఓట్లు దేశం సాధించగా వైకాపా 3981 ఓట్లు రాగా మెజారిటి 2021 వచ్చింది. 18 రౌండ్లో దేశం 5270 ఓట్లు రాగా వైకాపా 4416 సాధించి 854 మెజారిటి సాధించారు. 19వ రౌండ్లో 4810 ఓట్లుదేశం సాధించగా వైకాపా 3389 ఓట్లు వచ్చాయి.1421 ఓట్లు వచ్చాయి. కాగా 20వ రౌండ్లో దేశం 5534 ఓట్లు సాధించగా వైకాపా 3543 ఓట్లు సాధించారు.దేశం మెజారిటి 1991 వచ్చింది. చివరి రౌండ్ 21లో దేశం 5111 ఓట్లు సాధించగా వైకాపా 3155 ఓట్లు సాధించారు. దేశం మెజారిటి 1950 సాధించారు.

## గాలి భానుప్రకాశ్‌కు ఘన స్వాగతం

పుత్తూరు, జూన్ 5 ప్రభాతవార్త :



నగరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచి తర్వాత తొలిసారి బుధవారం పట్టణానికి వచ్చిన గాలి భాను ప్రకాశ్‌కు పార్టీ శ్రేణుల నుంచి ఘన స్వాగతం లభించింది. అమితోత్సాహంతో నాయ కులు, కార్యకర్తలు భానును భుజాల పైకి ఎక్కించుకుని కొంత దూరం ఊరేగించారు. అడుగడుగునా పూలదండలు, శాలువాలతో సత్కరించి నీరాజనాలు పలికారు. తొలుత మండలంలోని తడుకు, గొల్లపల్లి వద్ద టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపిపి గంజి మాధవయ్య ఆధ్వర్యంలో తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్, తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పుత్తూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక కామాక్షీ సమేత సదాశివేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం టిడిపి కార్యాలయం వద్ద పార్టీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి జీవరత్నంనాయుడు, ఎన్.ఎన్. ధనపాల్ ఆధ్వర్యంలో భానుప్రకాశ్‌కు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు రావిళ్ల మాధవనాయుడు, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.షణ్ముగరెడ్డి, సీనియర్ నాయ కులు డి.ఎస్.గణేష్, సొరకాయలరాజు, మండల మాజీ అధ్యక్షుడు కరుణాయాదవ్‌లు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్
చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## రాష్ట్ర పౌర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్‌చే ఆకస్మిక తనిఖీ
కుప్పం, జూన్ 5 ప్రభాతవార్త



రాష్ట్ర పౌర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ (మంగళగిరి) ప్రసన్నకుమార్ బుధవారం కుప్పంలోని గ్రంథాలయ శాఖను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు, సౌకర్యాల గురించి ఆరా తీశారు. తేలిక పాటి వర్ష ం కురిస్తేనే గ్రంథాలయం తడుస్తోందని లైబ్రేరియన్ సత్యవాణి వివరించారు. గ్రంథాలయం ఎదుట వాహనాల పార్కింగ్ లేకుండా చూడాలని ఆయన సూచించారు. గ్రంథాలయం అధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం నిర్వహించామని గురువారం విద్యార్థులకు బహుమతులు అందించనున్నట్లు ఆమె తెలిపారు.

## చెట్లసంరక్షణతోనే పర్యావరణ సమతుల్యత
– కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మన్ బిసి నాగరాజ్

కుప్పంరూరల్, జూన్ 5 ప్రభాతవార్త



చెట్ల సంరక్షణతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమని కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మన్ బిసి నాగరాజ్, వైఎస్ ఛైర్మన్ డా॥ సునీల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ పర్యా వరణ దినోత్సవం సందర్భంగా కెఇసిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ మొక్కల సంరక్షణ తోనే మానవ మనుగడ సాధ్యమవు తుంద న్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమవంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సి పాల్ డా॥ సుధాకర్‌బాబు, ఆర్‌అండ్‌డి డైరెక్టర్ డా॥ కోదండరామయ్య, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ గంగా ధరన్, డా॥ శరవణ, పిఆర్వో ప్రవీణ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

**లయన్స్ క్లబ్‌చే :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని లయన్స్ క్లబ్ కుప్పం వారిచే చేపట్టారు. ఈసందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ ఛైర్మన్ డా॥ మహేష్, ఎఫ్ఆర్వో జయశ ంకర్, డిఆర్వో కృష్ణప్రసాద్, పుల్లయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, పిజి సెల్వం, చరణ్, సెంధిల్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దలకు దుస్తులు అందించి ఘన సత్కారం
కుప్పంరూరల్, జూన్ 5 ప్రభాతవార్త



కుప్పం కొత్తపేటకు చెందిన పెద్దలకు దుస్తులు అందించి వారిని కుప్పం టిడిపి కోర్ కమిటీ సభ్యుడు కన్నన్ దంపతులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా కన్నన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తమకు తగు సహాయ సహకారాలు అందించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబుకు అఖండ మెజార్టీ కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తనకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెదేపా కార్యకర్త మృతి.. దేశం నేతల నివాళి
రామకుప్పం, జూన్ 5 ప్రభాతవార్త

మండలంలోని పల్లికుప్పం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త బాటప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతని అంత్యక్రియల కోసం పార్టీ తరపున పదిహేను వేల రూపాయల సాయాన్ని దేశం నేతలు అందించారు. కార్యక్రమంలో యువత అధ్యక్షుడు విశ్వనాథ్, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొ న్నారు.

## ఎమ్మెల్యే థామస్‌ను కలిసిన పాలసముద్రం టిడిపి నాయకులు
పాలసముద్రం, జూన్ 5 ప్రభాతవార్త



గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌ను బుధవారం పుత్తూరులోని ఆయన స్వగృహంలో పాలసముద్రం తెలుగుదేశం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వాసునాయుడు ఆధ్వర్యంలో పాలసముద్రం తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్యే థామస్‌ను కలిసి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తీర్చిదిద్దడానికి కృషిచేయాలని కోరారు.

## నేడు మదనపల్లిలో ఆర్‌ఎస్‌ఎస్ సార్వజనికోత్సవం
పుంగనూరు, జూన్ 5 ప్రభాతవార్త:

మదనపల్లిలో గురువారం సాయంత్రం జరగనున్న ఆర్ ఎస్ ఎస్ సార్వజనికోత్సవం నిర్వహిస్తున్నట్లు పుంగనూరు నాయకులు త్రిమూర్తిరెడ్డి,దొంతి నాగరాజులు తెలిపారు. మదనపల్లిలో గత ఇరవై రోజులుగా ఎంపికచేసిన కార్యకర్తలకు శిక్షణలు పూర్తయిన సందర్భంగా, హిందూ సమాజ సంఘటనా కార్యంలో సంఘం వంద ఏళ్ళ ప్రస్థానం పూర్తిచేసుకుంటున్న సందర్భంగా ఈ కార్యకర్త వికాసవర్గ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోతబోలు శ్రీవేదపాఠశాలలో నిర్వహించే హిందూ సోదరులు హాజరుకావాలని కోరారు

## పలమనేరు ఏ.ఎం.సి ఛైర్మన్ రాజీనామా
పలమనేరు,జూన్ 5,ప్రభాతవార్త:



పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏ.ఎం.సి)ఛైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి ఆయన పదవికి రాజీనామా చేస్తునట్లు బధవారం ప్రకటించారు.గత ఏడాది వైకాపా ప్రభుత్వంలో పలమనేరు మార్కెట్ కమిటి ఛైర్మన్‌గా హేమంత్‌కుమార్‌రెడ్డి బాధ్యతలను చేపట్టారు.ఆయన వ్యక్తిగత కారణాలతో ఆయన పదవికి రాజీనామా చేస్తునట్లు ప్రకటిస్తు స్థానిక మార్కెట్ కమిటి కార్యదర్శి సంజీవ్‌కుమార్‌కు రాజీనామా లేఖను అందించారు.

## అమరనాథరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ
పలమనేరు, జూన్ 5,ప్రభాతవార్త:

పలమనేరు ఎమ్మెల్యేగా గెలుపొందిన మాజీ మంత్రి అమరనాథరెడ్డికి శుభాకాంక్షల వెల్లువలు పోటెత్తాయి.స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఉదయం నుండి రాత్రి వరకు వేల సంఖ్యలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,ఆయన అభిమానులు పోటెత్తారు.వేల సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు టిడిపి కార్యాలయం చేరుకోవడంతో టిడిపి కార్యాలయం కిక్కిరిసింది.ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన అమరనాథరెడ్డిని మంగళవారం రాత్రి టిడిపి శ్రేణులు ఘనస్వాగతం పలికారు.ఉదయం నుండి రాత్రి వరకు భారీ సంఖ్యలో వచ్చిన టిడిపి శ్రేణులకు కరచాలనం చేస్తూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రత్యేక అవసరాలు పిల్లలను పాఠశాలలో చేర్పించాలి
జిల్లా సమగ్ర శిక్షా సహిత విద్య సమన్వయకర్త చంద్రశేఖర్ రెడ్డి

పాకాల, జూన్ 5 ప్రభాతవార్త



ప్రత్యేక అవసరాలు పిల్లలు కూడా సాధారణ పిల్లలు లాగే పాఠశాలల్లో చేరవచ్చని జిల్లా సమగ్ర శిక్షా సహిత విద్య సమన్వయకర్త చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గత నెల నుండి మండలంలో ఉండే దివ్యాంగుల పిల్లలను మండల కేంద్రంలో ఉండే భవిత కేంద్రంలో నమోదు చేయించడానికి సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా బుధవారం మండలంలోని ఇరంగారిపల్లి, శ్రీనివాసపురం, ముద్దులపల్లి, ఉప్పు వంక, దేశిరెడ్డిపల్లి, గాంధీ నగర్ తదితర ప్రాంతాల్లో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దివ్యాంగుల పిల్లలు సాధారణ పిల్లలు వలే మెలగలేరు కాబట్టి వారి కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక భవిత పాఠశాలలో చేర్పించి వారికి ఇక్కడ ఉండే ఉపాధ్యాయులచే ప్రత్యేక శిక్షణ ఇచ్చి సాధారణ పిల్లల లాగా తీర్చిదిద్దగలరని అన్నారు. వీరికి అందించే ప్రత్యేక శిక్షణ, ఉచిత ఉపకరణాలు, వివిధ రకాల భత్యాలు పొందగలరని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ప్రణాళిక సమన్వయకర్త రామచంద్ర రెడ్డి, ఎంఈఓ బాబ్జి, బాబ్జి, సహత ఉపాధ్యాయులు మునికృష్ణ రెడ్డి, సుందరి, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత
– పిఇఎస్ వైద్యకళాశాల డీన్ డా॥ కృష్ణారావు

కుప్పం, జూన్ 5 ప్రభాతవార్త




పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పిఇఎస్ వైద్య కళాశాల డీన్, ప్రిన్సిపాల్ డా॥ హెచ్‌ఆర్ కృష్ణారావు పేరొ ్కన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పిఇఎస్ మెడికల్, నర్సింగ్ కాలేజ్‌లలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్ల పెంపకంతో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. అలాగే పరిశుభ్రత కూడా పాటించాలన్నారు. హరిత క్యాంపస్ తన దూరదృష్టికి సాక్షాత్కారమని పిఇఎస్ ఛైర్మన్ డా॥ దొరస్వామినాయుడు ఇక్కడ వేల సంఖ్యలో మొక్కలు, చెట్లు నాటించారన్నారు. ఈరోజు పిఇఎస్ ప్రాంగణంలో ఉన్న చల్లటి వాతావరణం డా॥ దొరస్వామి నిబద్ధతకు నిదర్శనమన్నారు. అనంతరం కాలేజ్ ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటారు. పారిశుద్ధ్యం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటిండెంట్ డా॥ సుబ్రమణ ్య, పెస్కాన్ ప్రిన్సిపాల్ డా॥ అభిరామి, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్లు, వాలంటీర్లు, వైద్య, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మురళీమోహన్‌కు ఘన స్వాగతం
బంగారుపాళ్యం, జూన్ 5 ప్రభాతవార్త:

నూతనంగా ఎన్నికైన పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీమోహన్‌కు బుధవారం బంగారుపాళ్యంలో ఘనస్వాగతం లభించింది. ఎమ్మెల్యేగా ఎన్నికైన నలగాంపల్లి దేవరకొండపై వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బంగారుపాళ్యంకు విచ్చేసిన ఆయనకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద వున్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సమిష్టికృషి వల్ల తాను విజయం సాధించినట్లు తెలిపారు. కార్యకర్తలకు అండగా వుంటూ ప్రజా సేవ చేయడానికి ముందుంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు జయప్రకాష్, జనార్ధన్‌గౌడు, నాయకులు కోకాప్రకాష్‌నాయుడు, హేమచంద్రనాయుడు, లోకనాథనాయుడు, శివ, కమలనాథరెడ్డి, జాకీర్, నాసిర్, రహ్మాతుల్లా, రాధాకృష్ణ, శ్రీనివాసులు, కవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని ప్రేమించి పర్యావరణాన్ని పరిరక్షించండి
చౌడేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త



ప్రకృతిని ప్రేమించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజరెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించి కాలుష్యాన్ని తగ్గించాలన్నారు. అనంతరం పర్యావరణం, ప్రకృతి సంరక్షణ వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు శివప్రసాద్, సుధాకర్, పూర్ణిమ, మురళీ, ఈశ్వర్, అమరనాథ్‌రెడ్డి, సోమశేఖర్, రాజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లారి కిషోర్‌ను కలసిన దేశం నాయకులు
పుంగనూరు, జూన్ 5 ప్రభాతవార్త:



పీలేరు శాసనసభ్యుడుగా విజయం సాధించిన నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిని పుంగనూరు తెలుగుదేశం నాయకులు బుధవారం కలసి అభినందనలు తెలియచేశారు. తెలుగురైతు అధికార ప్రతినిధి సోమల సురేష్, రాజంపేట పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు ఆసూరిబాలాజీల అధ్వర్యంలో పెద్దఎత్తున తెలుగుదేశం నాయకులు కిషోర్‌కుమార్‌రెడ్డిని కలికిరిలోని ఆయన నివాసగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కిషోర్‌కుమార్‌ను దుశ్శాలువతో సత్కరించి,గజమాల వేసి అభినందించారు. ఈసందర్భంగా కిషోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంతటా ప్రజలు ఎంతో నమ్మకంతో తెలుగుదేశం పార్టీకు అధికారం కట్టబెట్టారని, ఇంతకాలం ప్రజలను పీడించిన పైశాచిక ప్రభుత్వంకు నూకలు చెల్లాయన్నారు. పుంగనూరు అభివృద్ధికి సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో పుంగనూరు దేశం నాయకులు సివి శ్రీనివాసులు,సివిరెడ్డిరాయల్, శశిధర్,సోమల సద్దాం,రమేష్,అల్తాఫ్,నూరుల్లా, గంగిరెడ్డి,అజీజ్,నాగరాజలతో పాటూ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమర్‌ను కలసిన విజయభాస్కర్‌రెడ్డి
పుంగనూరు, జూన్ 5 ప్రభాతవార్త:



పలమనేరు శాసనసభ్యుడుగా విజయం సాధించిన ఎన్.అమరనాథరెడ్డిని పెద్దపంజాణి సీనియర్ నాయకుడు ఆర్.విజయభాస్కరరెడ్డి బుధవారం పలమనేరులోని అమర్‌స్వగృహంలో కలసి అభినందనలు తెలిపారు. పలమనేరులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన అమరనాథరెడ్డి, చంద్రబాబునాయుడుల నేతృత్వంలో పలమనేరు మరింత అభివృద్ధి సాధించాలని విజయభాస్కరరెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అమరనాథరెడ్డి మాట్లాడుతూ పెద్దపంజాణి మండలంలో విజయభాస్కర్‌రెడ్డి సారధ్యంలో విప్లవాత్మకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. విజయభాస్కర్‌రెడ్డి వెంట కమినాయునిపల్లికు చెందిన వెంకటకృష్ణతో పాటూ పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్
గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## కోటలో వర్షం.. అన్నదాతల్లో హర్షం
కోట,జూన్ 5 ప్రభాతవార్త

నైరుతి రుతుపవనాల ప్రభావంతో బుధవారం కోట మండలంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. విద్యానగర్, గూడలి, చంద్రశేఖపురం, తిమ్మానాయుడపాళెం, కొత్తపాళెం, చిట్టేడు, కేశవరం,మద్దాలి, రాఘవపురం, వజ్జావారిపాళెం, అల్లంపాడు, తిన్నేలపూడి, వెంకన్నపాళెం, పుచ్చలపల్లి, కొత్తపట్నం, కర్లపూడి, గోవిందపల్లి, తదితర గ్రామాల్లో వర్షం కురిసింది.మండల వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు వల్ల ఖరీఫ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకమని. వేరు సెనగ విత్తుకు అనుకూలమని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.పలు గ్రామాల్లో రోడ్లు చిత్తడిగా మారాయి.రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో రోడ్లపై గుంతల్లో నీళ్ల నిలబడటంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

## రాక్షస పాలనకు చరమగీతం
సూళ్లూరుపేట, జూన్ 5 ప్రభాతవార్త



రాష్ట్రంలో రాక్షసపాలనకు ప్రజలు మూకుమ్మడిగా చరమగీతం పాడారని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి అన్నారు. బుధవారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరు లతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై విసిగివేసారి అనూ హ్యారీతిలో కూటమికి పట్టంకట్టారని తెలిపారు. సూ ళ్లూరుపేట నియోజకవర్గంలో తమ పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ విజయదుందుభి మోగించడం సంతోషకర పరిణామం అన్నారు. సూళ్లూరుపేట ప్రాంతంలో రౌడీరాజ్యం, దందాలు ఎక్కువ కావడంతో ఈ ఎన్నికల్లో ప్రజలు వారికి బుద్ధి చెప్పారన్నారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే విజయశ్రీ సహకారం తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వేనాటి జనార్ధన్‌రెడ్డి,చిట్టేటిపెరుమాళ్లు,బుద్ధివిజయలక్ష్మి, ఎస్‌ఎన్ మునిరాజా, రమేష్‌రెడ్డి, బుల్లిరెడ్డి పాల్గొన్నారు.

## కొబ్బరిచెట్టు నుంచి జారిపడి ఒకరి మృతి
తడ, జూన్ 5 ప్రభాతవార్త

తడ మండలం భీములవారిపాలెం పంచాయతీ పరిధిలోని పుదుకుప్పంలో కొబ్బరి చెట్టుపై నుంచి జారిపడి ఒకరు మృతిచెందినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. చిన్నపుశెట్టి రాజేంద్రన్ (25) అనే జాలరి ఈ నెల 3న కొబ్బరిచెట్టు ఎక్కి కొబ్బరి పువ్వు కోస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోయి తీవ్ర గాయాలైనట్లు ఆయన సోదరి కె.కళ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం బంధువులతో కలిసి తన తమ్ముడిని స్థానిక ఆసుపత్రులలో మొదట చికిత్స చేయించిన అనంతరం చెన్నైకి తరలించామని, అక్కడే చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందినట్లు ఆమె పేర్కొన్నారు. తడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం
**తిరుపతి క్రీడ, జూన్ 5, ప్రభాతవార్త** శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని కళాశాల పర్యావరణ శాస్త్ర విభాగం, ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, వృక్ష శాస్త్ర విభాగంల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. నారాయణమ్మ, అధ్యాపక బృందం కళాశాల పర్యావరణ పరిరక్షణకు కళాశాల ఆవరణలో ఔషధ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతకు మొక్కలు దోహదం చేస్తాయన్నారు. ( కార్యక్రమంలో పర్యావరణ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ భువనేశ్వరి దేవి, ఎన్‌ఎస్‌ఎస్ అధికారిని డాక్టర్ వి. కృష్ణవేణి, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి. జ్యోతి, వార్డెన్ డాక్టర్ ఎ. విద్యుల్లత, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వై. సునీత, హోమ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మి, పర్యావరణ శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ ఎం. వరప్రసూన పాల్గొన్నారు.

## ఎస్వీయూలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం
**తిరుపతి క్రీడ, జూన్ 5, ప్రభాతవార్త** జూన్ 5వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎస్వీ యూనివర్శిటీ క్యాంపస్‌లోని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో రోటరీ క్లబ్ వారి భాగస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. భావితరాల భవిష్యత్తు కోసం, ఆరోగ్యంకోసం, మొక్కలు నాటు కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్వి యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య సత్యనారాయణ, ఆచార్య వరదరాజన్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సోము రవికుమార్, రోటరీ క్లబ్ సభ్యులు మట్టా పురుషోత్తం రెడ్డి,కె.వి చలపతి, జి. రాజేష్ కుమార్, హేమచంద్ర, జయరాం ప్రసాద్, డాక్టర్ కిషోర్, దామోదరగుప్తా, మున్సిపల్ ఆఫీస్ సూపర్వైజర్ రవి, సిటిజెన్స్ ఫోరం కన్వీనర్ భాస్కర్, ఈషా సంస్థ సేవ్‌ది సాయిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీ గురుమూర్తికి కలిసొచ్చిన క్రాస్ ఓటింగ్
ఏడు నియోజకవర్గాల్లో తగ్గని మెజార్టీ

వెంకటగిరి టౌన్, జూన్ 5, ప్రభాతవార్త



తిరుపతి పార్లమెంటు నియోజకవర్గంలో జరిగిన క్రాస్ ఓటింగ్‌లో మద్దెల గురుమూర్తి విజయం సాధించారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టిడిపి జనసేన పార్టీ అభ్యర్థులు విజయం సాధించిన గురుమూర్తి మాత్రం వైసిపి పార్టీ నుండి విజయం సాధించారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అసెంబ్లీకి టిడిపికి ఓట్లు వేసే పార్లమెంటుకు మాత్రం వైసిపికి ఓట్లు వేసే పార్లమెంటుకు మాత్రం వైసిపికి ఓట్లు వేశారు. గూడూరు, సూళ్ళూరుపేట, వెంకటగిరి, సత్యవేడు, తిరుపతి, సర్వేపల్లి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో గురుమూర్తికి భారీ మెజార్టీ లభించింది. ఎంపి గురుమూర్తి మంచి నేతగా అందరిలో గుర్తింపు పొందారు. పార్టీ కార్యకర్తలను నాయకులను నవ్వుతూ పలకరిస్తూ పనులు చేసి పెట్టే వారిని అందరూ సంతోషించుకున్నారు. ఎంపి గురుమూర్తికి ఆరు లక్షల 32 వేల 258 ఓట్లు రాగా, బిజేపి అభ్యర్థి వరప్రసాదరావుకు 6 లక్షల 17 వేల 69 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చింతా మోహన్‌కు 65 వేల 523 ఓట్లు లభించాయి. గురుమూర్తి 14569 ఓట్లతో విజయం సాధించారు. క్రాస్ ఓటింగ్ గురుమూర్తికి కలిసి వచ్చింది. క్రాస్ ఓటింగ్ వల్ల వైసిపి అభ్యర్థులు ఓటమిపాలయ్యారు.

## రాంకుమార్‌రెడ్డిని ఓటమికి గురిచేసిన క్రాస్ ఓటింగ్
పార్లమెంటులో సైకిల్ సింబల్ లేకపోవడమే కారణం

వెంకటగిరి టౌన్, జూన్ 5, ప్రభాతవార్త



వైసిపీ అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి క్రాస్ ఓటింగ్ కారణంగా ఓటమిపాలయ్యారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ 16224 ఓట్లతో విజయం సాధించారు. అయితే ఎంపి మధ్యలో గురుమూర్తికి 11000 ఓట్లు నియోజకవర్గం మెజార్టీ వచ్చింది. అసెంబ్లీకి నియోజకవర్గం ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్‌కి ఫ్యాన్‌కు ఓటేసారని పార్టీ నాయకులు భావిస్తున్నారు. పార్లమెంటు బ్యాలెట్‌లో సైకిల్ గుర్తు లేకపోవడం వల్ల ఫ్యాన్‌కు వేశారని వారు అంటున్నారు. ఒక ఓటు వైసిపికి మరో ఓటు సైకిల్‌కి ప్రజలు వేయడం వల్ల క్రాస్ ఓటింగ్‌తో రామ్ కుమార్ రెడ్డి ఓటమి చెందారని పార్టీ నాయకులు ఆందోళన చేస్తున్నారు. తిరుపతి పార్లమెంట్ సీటును ఎన్డీఏ బిజేపి అభ్యర్థి వరప్రసాద్‌కు కేటాయించారు. వరప్రసాద్ కూడా క్రాస్ ఓటింగ్ ఎంతగానో కలిసి వచ్చిందని నాయకులు సంతోషిస్తున్నారు. వైసిపి అభ్యర్థి రాంకుమార్ రెడ్డి గడపగడపకు తిరిగి ప్రజలతో మమేకమయ్యారు. రాంకుమార్ రెడ్డి గెలుపు సునాయాసమని పార్టీ నాయకులు భావించగా క్రాస్ ఓటింగ్ ముంచిందని కౌంటింగ్ అనంతరం ఆందోళన చెందారు. ప్రజల తీర్పునుశిరసా వహిస్తానని, నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని రామ్ కుమార్ రెడ్డి అంటున్నారు.

## ప్రజలతో మమేకమైన సునీల్ గెలుపు సంతోషకరం
కోట, జూన్ 5 ప్రభాతవార్త

గూడూరు నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా ప్రజలతో సత్సంబంధాలు పెట్టుకొని, ప్రజల కష్టాల్లో పాశిం సునీల్‌కుమార్ భాగస్వామ్యం అయ్యారని, అందువల్లే ఆయన 19 వేలకు పైగా ఓట్లతో విజయం సాధించారని కోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఉచ్చూరు రవీంద్రనాథ్‌రెడ్డి చెప్పారు. బుధవారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు సునీల్ ఎమ్మెల్యేగా గూడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ప్రపంచంలోని ప్రతి తెలుగు బిడ్డ కూటమి అభ్యర్థుల విజయాన్ని కోరుకున్నారని చెప్పారు. కనీవినీ రీతిలో భారీ మెజార్టీతో కూటమికి రాష్ట్రంలో ప్రజలువిజయం కట్టబెట్టారని చెప్పారు. ఈ సందర్భంగా ఓటర్లకు రవీంద్రనాథ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేను సత్కరించిన పేరం బ్రదర్స్
నాయుడుపేట (పెళ్లకూరు), జూన్ 5 ప్రభాతవార్త



సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన నెలవల విజయశ్రీని పేరం రమేష్‌నాయుడు, పేరం మధునాయుడు ఆధ్వర్యాన పెళ్లకూరు మండలం ఘనస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆమె తిరుపతి నుంచి సూళ్లూరుపేట నియోజకవర్గానికి ప్రయాణిస్తుండగా మార్గం మధ్యలో పెళ్లకూరు జాతీయ రహదారిపై పేరం రమేష్‌నాయుడు, పేరం మధునాయుడు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ నెలవల విజయశ్రీని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పేరం సందీప్ తేజ, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కన్నలి వాసు, రాధానాయుడు, సుబ్రహ్మణ్యంరెడ్డి, మురళీనాయుడు, సోంపల్లి హరిబాబు, కోట రమేష్, పైపూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిందాల్ పవర్ లిమిటెడ్‌చే ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు
చిల్లకూరు, జూన్ 5, ప్రభాతవార్త



జిందాల్ పవర్ లిమిటెడ్ – సింహపురి యూనిట్ 2024 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చెన్నై ప్రాంతీయ డైరెక్టర్ హెచ్‌డి వరలక్ష్మి సమక్షంలో వేడుకలు జరుపుకున్నారు. వేడుక యొక్క థీమ్ భూ పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువు స్థితిస్థాపకత, మా భూమి మా భవిష్యత్తు ఈ ఈవెంట్ యొక్క నినాదం అన్నారు. పర్యావరణ పరిరక్షణ అవగాహన నడక, అతిధులచే చెట్ల పెంపకం, అవగాహన సదస్సుతో పర్యావరణ దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. మనం చేయగలిగిన విధాలుగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ సెమినారుకు హాజరైన సభ్యులందరూ మనం చేయగలిగిన విధంగా పరిసరాలను పరిరక్షిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి చెన్నైలోని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ సంచాలకులు హెచ్‌డి వరలక్ష్మి ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. కె. శ్రీనివాసరావు, మన్సూరి, స్వర్ణలత రావు, షాహెర్ బానో మన్సూరి, సరోజ్ పాధి, ఆకుల నాగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలకు ఒక్కొక్కరికి 100 మామిడి మొక్కలు పంపిణీ చేశారు.

## వికలాంగులకు నిత్యావసర వస్తువుల పంపిణీ
గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త




గూడూరులోని త్యాగరాజావీధిలోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్, ఆంధ్ర మహిళా మండలి వారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి దాతలుగా డా. రోహినమ్మ, డా. జనార్ధన్ రెడ్డి వివాహ దినోత్సవం ఈ నెలలో ఉన్న సందర్భంగా వారు విచ్చేసి దివ్యాంగులకి సరుకులను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు, ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు విష్ణు వందన, మహిళ మండలి అధ్యక్షురాలు జమునమ్మ, ఎస్. లక్ష్మి , అనిత, రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, మెదురు శ్రీనివాస ఆచారి, పల్లం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖచే ప్రపంచ పర్యావరణ దినోత్సవం
గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త



గూడూరులోని పాత బస్టాండ్ సెంటర్‌లో వైద్య ఆరోగ్య శాఖచే ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు సబ్ యూనిట్ ఆఫీసర్ కె. రామరాజు మాట్లాడుతూ మానవాళి మనుగడ కోసం భూమిని పునరుద్ధరించడం, ఎడారీకరణను నిరోధించడం, కరువును తట్టుకునే శక్తిని పెంపొందించడం, అత్యావశ్యకం అనే మూడు లక్ష్యాలతో మనమందరం ముందుకు సాగాలని తెలిపారు. చెట్టు నాటడం నీటిని పొదుపుగా వాడుకోవడం, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం వంటివి పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో గోపి, ప్రవీణ, వాణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు బాలుడు మృతి ...
దొరవారిసత్రం జూన్ 5 ప్రభాతవార్త:

మండలంలోని తొగరాముడి ఎస్‌టికాలనికి చెందిన కొట్లపాటి చందు(17)పిడుగుపాటుకు బుదవారం మృతిచెందారు.సేకరించిన సమాచ్చారం మెరకు వివరాలిలా ఉన్నాయి.తొగరాముడ ఎస్‌టికాలనికి చెందిన కొట్లపాటి చందు రోజులాగ పశువులను మేతకు తీసుకెళ్ళాడు.మద్యహన సమయంలో ఒక్కసారిగా ఉరుములు మెరుపులో కూడిన వర్షం కురవడంతో ఆప్రాంతంలో దమదమా అంటూ పిడుగు పడింది.అదేప్రాంతంలో పశువులు మేపుతున్న చందు ఆకర్షణకుగురై స్పృహతప్పి పడిపోయాడు.స్థానికులు గుర్తించి 108సహాయంతో చికిత్స నిమిత్తం సూళ్ళూరుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరళించేసరికి బాలుడు మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.చందు మృతిచెందడంతో ఆగ్రామంలో విషాదచ్ఛాయలు అమలుకున్నాయి.

## నామినేటెడ్ పోస్టులకు రాజీనామాలు

**శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి ఘోరపరాజయం సాధించడంతో రాష్ట్ర ఎన్నికల ఫలితాల ప్రజాతీర్పును గౌర విస్తూ తిరుపతి జిల్లా వక్స్ బోర్డు ఛైర్మన్ పదవికిరాజీనామా చేస్తున్నట్లు షేక్ సిరాజ్‌బాషా తెలిపారు. ఈ సందర్భంగా రాజీనామా పత్రాన్ని తిరుపతి జిల్లా వక్స్ బోర్డు ఛైర్మన్ పదవికి రాజీనామాను ఆమోదించాలని కోరారు.

**పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితురాలు రాజీనామా..**

శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితురాలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పుట్టులీలావతి రాజీనామా చేస్తున్నట్లు ఓ ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో దేవస్థానం పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితురాలైన తనకు సభ్యత్వం కల్పించిన ప్రభుత్వంతో పాటు శాసనసభ్యులు బియ్యపుమధుసూధనరెడ్డి ఓటమికి తాను నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు కాపాడుకోవాలి

**శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త**



ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా జిల్లా జడ్జి ఆదేశాల మేరరకు శ్రీకాళహస్తి సబ్‌జైలులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా న్యాయవాదులు అరుణ్, గరికపాటి రమేష్‌బాబు, శ్రీరాం, గుమ్మళ్ళ రాజేశ్వరరావు మరియు పిఎల్‌వి యాసిన్ మరియు జైలు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సబ్‌జైలులో ఉన్న ఖైదీలకు అందిస్తున్న భోజనం, వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయో ఖైదీల నుంచి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమకు చెప్పాలని న్యాయవాదులు కోరారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి

**శ్రీకాళహస్తిరూరల్, జూన్ 5 ప్రభాతవార్త**



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎ.ప్రభాకర్ ఆధ్వర్యంలో మండలంలోని ఎర్రగుడిపాడు గ్రామ పంచాయతీ భవనం వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వినోద్‌కుమార్, సాయి విజయకుమార్, మహిళా సంరక్షణ కార్యదర్శి అనూష, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా రెండు మొక్కలు నాటి రోజు రోజుకి పెరిగిపోతున్న భూతాపాన్ని తగ్గించాలని చెట్లు ప్రపంచానికి ఊపిరితిత్తులు, మాతృభూమిని కాపాడేందుకు మరిన్ని మొక్కలను నాటాలని కోరారు.

## ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డికి సత్కారాల వెల్లువ

**శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త**



ఎంఎల్ఏగా గెలిచిన బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డికి ఊరందూరు గ్రామంలో ఆయన అభిమానులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు ఆయన్ను దుశ్శాలువ, పూలమాలతో సత్కరించడంతో పాటు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఎన్నడూ లేని విధంగా బొజ్జలసుధీర్‌రెడ్డి శ్రీకాహళహస్తి చరిత్రలో 43,309 అత్యధిక మెజారిటీ సాధించి ఎంఎల్ఏగా నిలిచాడని రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి, పార్టీ సీనియర్ నాయకుడు బిజె.ప్రసాద్ ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. అంతేకాకుండా బొజ్జలబృందమ్మను కలసి పుష్పగుచ్ఛం అందించారు.

## ఎస్సీవిని కలసిన సూళ్ళూరు పేట ఎంఎల్ఏ

**తొట్టంబేడు, జూన్ 5 ప్రభాతవార్త**



మాజీ ఎంఎల్ఏ ఎస్సీ వీనాయుడు సూళ్ళూరుపేట ఎంఎల్ఏగా విజయం సాధించిన నెలవల విజయశ్రీ దంపతులు నేడు ఎస్సీ వీనాయుడును ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలసిఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ దంపతులను దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాజీ ఎంఎల్ఏ మాట్లాడుతూ ఎంఎల్ఏ పదవికి వన్నెతెచ్చే విధంగా నియోజకవర్గ ప్రజలకు సేవచేయాలని ఎస్సీవీ సూచించారు. టిడిపి నాయకులు యస్‌సివి దిలీప్, యస్‌సివి.కిరణ్‌నాయుడు, ముత్యాలపార్థసారథి, నారాయణాయాదవ్, సురేష్‌నాయుడు, భాస్కర్ నాయుడు, హరినాయుడు, బాబు, బాలాజీనాయుడు, ధనంజయులు నాయుడు, డిల్లీప్రతాప్, ప్రకాష్‌నా యుడు, ప్రసాద్‌నాయుడు, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ - 2024 ఫలితాలలో శ్రీ చైతన్య ముందంజ

**తిరుపతి విద్య, జూన్ 5, ప్రభాతవార్త**



నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడదల చేసిన ప్రతిష్టాత్మకమైన నీట్ - 2024 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో పాటు తిరుపతి జోన్ నుంచి అధిక సంఖ్యలో అత్యుత్తమ మెడికల్ సీట్లు తెచ్చుకోగల స్థితిలో ఉండడం అత్యంత ముదావహం. వీరిలో ఏ. ప్రణీత 710 మార్కులు, బి. చరిష్మా 690, జిఆర్ కీర్తన రెడ్డి 687, ఎస్ షాహిర్ 669, యశ్మిత 661, వెంకట కల్పన 650, ఏ. తుల్య 640, పి. స్వాతిక 639, ప్రణవ సాయి 637, జస్విర్ 636, భవిత 627, హర్షవర్ధన్ రెడ్డి 627, సింధు 623, అలాగే 720కి గాను 600 మార్కులకు పైగా 35 మంది, 560కి పైన 150 మంది, 500కు పైన 250 మంది విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి చరిత్ర సృష్టించారు. అలాగే అన్ని కేటగిరిల నుండి సుమారుగా 160 మంది వరకు విద్యార్థులు తిరుపతి జోన్ నుండి ఎంబిబిఎస్‌లో సీటు తెచ్చుకోగలిగే మార్కులు సాధించారు. పరీక్ష వ్రాసిన విద్యార్థులలో 90 శాతం మంది నీట్‌లో అర్హత సాధించారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయి ర్యాంకులు ప్రకటించిన తరువాత మెడికల్ కళాశాలలో సీట్లు కేటాయించడం జరుగుతుంది. అత్యుత్తమ ఫలితాలు రావడానికి కారకులైన అధ్యాపకులను శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్స్ సుష్మా, నాగేంద్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య తిరుపతి శాఖ ఎజిఎం, బివి ప్రసాద్, అలాగే డీన్లు కెఎల్‌జి ప్రసాద్, రామమోహన్ రావు, కుమార్, భాస్కర్లతో పాటు ప్రిన్సిపాల్స్ అభినందించారు.

## నీట్ ఫలితాలలో ప్రతిభ చాటిన బివికె విద్యా సంస్థలు

**తిరుపతి విద్య, జూన్ 5, ప్రభాతవార్త**




నీట్ 2024 ఫలితాలలో డాక్టర్స్ మెడికల్ అకాడమి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా తిరుపతి డాక్టర్స్ మెడికల్ అకాడమి కళాశాల నందు 2024 విద్యా సంవత్సరంకు తమ కళాశాల నుండి 80 మంది ఎంబిబిఎస్ సీట్లు సాధించబోయే విద్యార్థులను అభినందించనట్లు కళాశాల ఛైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు. మంచి మార్కులు స్థాపించిన విద్యార్థులు బైపిసి చదివిన మా విద్యార్థులు నీట్‌లో 720 మార్కులకు గాను సి. సాధ్విక 661, బసవలింగ 658, కె. దినేష్ 657, సాయిధన్విత 655, కె. లహరి 642, జి. బాలాజి 637, కె. శ్రీదేవి 615, ఆర్. వజ్ర 610, కె. భవ్య శ్రీ 610, షేక్ మీరజ్ 609, బి. రోషిత 604, కె. షనితా మాధురి 600. కె. శ్రావణి 600 మార్కులు సాధించారు. 550 మార్కుల పైగా 25 మంది, 500 మార్కుల పైగా 50 మంది, 450 మార్కుల పైగా 150 మంది, మొత్తం 80 మంది పైగా విద్యార్థులకు ఫ్రీ మెడికల్ సీట్లు సాధిస్తారని ఛైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ విజయం సాధించడానికి దోహదపడిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థులకి, తల్లిదండ్రులకు కళాశాల ఛైర్మన్ బివి కృష్ణారెడ్డి, వైస్ ఛైర్మన్ పార్థీవ్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ కె. రహీమ్‌లు విలేకరుల సమావేశంలో కృతజ్ఞతలు తెలియజేసారు.

## నీట్‌లో రాణించిన అశ్వమేధ విద్యార్థులు

**తిరుపతి విద్య, జూన్ 5, ప్రభాతవార్త**



తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులోని అశ్వమేధ జూనియన్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు నీట్ 2024 ఫలితాల్లో అద్భుతంగా రాణించినట్లు డైరెక్టర్లు అబ్దుల్ ఇష్రత్, టి. ఎం. గోవర్ధన్‌లు తెలిపారు. ఏ. లక్ష్మి నరసింహారెడ్డి 669, ఎం. శ్రావ్య 639, ఎం. జోషిక 637, పి. శ్రీహర్షిత 616, వి. చైతన్య ప్రియ 610 వీరితో పాటు 550 మార్కులకు పైన 30 మంది, అంతే కాకుండా అన్ని కేటగిరిలలో 152 మందికి గాను 55 మంది విద్యార్థిని విద్యార్థులు ఎంబిబిఎస్‌లో సీట్లు సాధిస్తారని తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను డైరెక్టర్లతో పాటు ప్రిన్సిపాల్స్ సుమతి, రామయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## నీట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన నారాయణ విద్యార్థులు

**తిరుపతి విద్య, జూన్ 5, ప్రభాతవార్త**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఎ విడుదల చేసిన నీట్ యుజి ఫలితాలలో తిరుపతి నారాయణ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు సాయి చేతన్ రెడ్డి 720కి 710 మార్కులు సాధించి ఆలిండియా జనరల్ క్యాటగిరిలో 60వ ర్యాంకు సాధించాడని, ఆకాంక్ష 681, తన్మయి 680, హర్షవర్ధన్ 677, సాయి నేహాంజలి 677, రేష్మిత్ రెడ్డి 671, సాయి సమిత్ రెడ్డి 659, అక్షయ 654, నవ్య 627, మానస్ 626, మనస్విని 618, శ్రీలహరి 616, లేఖ శ్రీ 615 వంటి టాప్ మార్కులతో 600కు పైగా 13 మంది, 500 పైగా 30 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని, అన్ని కేటగిరిలలో కలిపి తమ విద్యార్థులు 50కి పైగా ఎంబీబీఎస్ సీట్లు సాధించబోతున్నారని తెలిపారు. ఉత్తమ ర్యాంకుల సాధించిన విద్యార్థులను డీన్లు కృష్ణారెడ్డి, వేణు గోపాల్, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస రావు, సుధాకర్ నాయుడు, ఏజిఎంలు, చెన్న కేశవరావు, రమణారెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం భావితరాలకు భరోసా

**పుత్తూరురూరల్, జూన్ 5 ప్రభాతవార్త:**



పుత్తూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో బుధవారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పుత్తూరు డివిజన్ డివైఈవో ప్రభాకర్‌రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న గాలి, నేల, నీరు, వృక్షాలు, జంతువులు, కొండలు మొదలైన వాటన్నిటిని కలిపి పర్యావరణం అంటారు. ప్రకృతిలో మమేకమైన ఇవన్నీ ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉంటాయి. భూమిపై నివసించే ప్రతిప్రాణిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. వీటన్నింటిని రక్షించి భూమిపై ఉన్న సమస్త జీవకోటికి మేలు చేయడమే పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి లేకుండా మానవ మనుగడే లేదు. అందుకే పర్యావరణ అవసరాన్ని గుర్తించిన ఐక్యరాజ్య సమితి ప్రతి సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించాలని తీర్మానించిందని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం నిరోధించడం, చెట్లను నాటడం, పర్యవేక్షించడం, ఆహారాన్ని వృథా చేయకుండా ఉండడం, నీటిని వృథా చేయకుండా ఉపయోగించడం పై విషయాల మీద విద్యార్థులకు ప్రిన్సిపాల్ రఘుపతి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు తిరుమలరాజు, బాలసుబ్రహ్మణ్యం, కల్యాణపురం ప్రధానోపాధ్యాయులు ఆనందబాబు, బాలికల ఉపాధ్యాయులు శోభారాణి, పుష్ప, భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం కబ్జాకు విఫలయత్నం

**గత ప్రభుత్వ హయాంలో ఒకసారి ..**
**ఓట్ల లెక్కింపు ముగిసిన మరునాడే మరోసారి ..!**

**చంద్రగిరి, జూన్ 5 ప్రభాతవార్త:**



అధికారంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వున్నా, తెలుగుదేశం పార్టీ నాయకులతో సత్సంబంధాలే కీలకంగా ప్రభుత్వ స్థలం కబ్జాకు అడ్డుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకున్నది. సర్వే నంబర్ 552లోని సుమారు 5 సెంట్లుకు హయాంలో పాల్పడి విఫలమైన ఓ వ్యక్తి మరోసారి కబ్జాకు యత్నించడం పట్ల స్థానికులు తీవ్ర అభ్యంతరం పాల్పడితే అప్పటి తహశీల్దార్ శిరీషా స్థలాన్ని తొలగించారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడానికి ఇక్కడ ప్రభుత్వ స్థల సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. అయితే ఇక్కడ ఆక్రమణకు పాల్పడిన వ్యక్తి రాజకీయంగా టిడిపిలో, వైసిపిలో ఇరు పార్టీల నాయకులతో సత్సంబంధాలు కలిగివుండటంతోనే ఈ దుస్సాహసానికి పదేపదే పాల్పడుతున్నట్లు వాపోతున్నారు. ఈ ఆ క్రమణపై తహశీల్దార్ మారుతి, విఆర్ఓ పురుషోత్తం వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు. రెవెన్యూ అధికారులు ఎన్నికల విధుల్లో వుండటంతో ఆక్రమణకు అడ్డులేకుండా పోయిందనే ఆరోపణలు వినబడుతున్నాయి. ఈ ఆక్రమిత స్థలంపై సదరు వ్యక్తి వద్ద ఎటువంటి పట్టా లేదని గతంలో తహశీల్దార్ వెళ్ళడించినప్పటికీ మరోమారు ఆక్రమణకు పాల్పడిన విషయాన్ని ప్రస్తుత తహశీల్దార్ పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## వైభవంగా శ్రీమాతమ్మ వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుపతి రూరల్, జూన్ 5 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కాలూరు, ఎస్.వి.కాలనీలో వెలసియున్న శ్రీ మాతమ్మ వారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 6 గంటల నుండి 7.30 గంటల మధ్యన అమ్మవారికి అభిషేకం, నాగులమ్మ పుట్ట వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. 9 గంటల నుండి 10.30 గంటల మధ్యన అమ్మిల్లు, మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంటల మధ్యన మైలు ముగ్గు దిష్టితీయడం, 2 గంటల నుండి 5 గంటల మధ్యన గెరగ, రాత్రి 9 గంటలకు పుట్ట వద్ద హరికథ ప్రారంభించారు. అమ్మవారి వార్షికోత్సవాలను పురస్కరించుకుని మహిళలు అంబలిని మోసుకువచ్చి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జరిపించి, నైవేద్యం సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్‌కి ఘన స్వాగతం

**విజయపురం, జూన్ 5 ప్రభాతవార్త:**



ఎమ్మెల్యేగా గెలుపొంది మండల టీడీపీ కార్యాలయం పన్నూరు సబ్‌స్టేషన్‌కి విచ్చేసిన నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌కి టీడీపీ కార్యకర్తలు బుధవారం ఘన స్వాగతం పలికారు. సుమారు 2 వేల మంది కార్యకర్తల తో ర్యాలీ నిర్వహించారు. పలువురు నాయకులు గజమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో టీడీపీ నాయకులు రమేష్‌రాజు, బాబుయాదవ్, ధనంజయయాదవ్, బాలసుబ్రహ్మణ్యం రాజు, శరవణ, గుణ భూషణమ్మ, సుధాకర్‌రాజు, దశరథరాజు, రామచంద్రారెడ్డి, రఘునాథరెడ్డి, శివలింగం, మహేంద్రన్, రవిచంద్రారెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, సుధానాయుడు, చిన్నబ్బరాజు, బాషా, పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ కంచుకోటలో టీడీపీ పాగా

**విజయపురం, జూన్ 5 ప్రభాతవార్త:**

2024 సార్వత్రిక ఎన్నికల్లో మండలంలోని వైసీపీ కంచుకోటలు బీటలు వారింది. మండలంలో పోలింగ్‌స్టేషన్ నెం.221 ఆలపాకంతో ప్రారంభమై పోలింగ్ స్టేషన్ నెం.229 మల్లారెడ్డి కండ్రిగతో పూర్తవుతుంది. మండలంలో మొత్తం 29 పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయి. మండలంలోని శ్రీహరిపురం, మల్లారెడ్డి కండ్రిగ పోలింగ్ కేంద్రాలు అప్పటి కాంగ్రెస్, నేటి వైసీపీ కంచుకోటలుగా ప్రసిద్ధి చెందింది. నగరినియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి 200 నుంచి 300 ఓట్లు వైసీపీకి మెజారిటీ వచ్చేవి. కానీ 2024లోఎన్నికల్లో మల్లారెడ్డి కండ్రిగలో ఏకంగా 281 ఓట్లు, శ్రీహరిపురంలో 17 ఓట్లు టీడీపీకి మెజారిటీ రావడం చర్చనీయాంశంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. మండల కేంద్రమైన విజయపురంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర టీడీపీ బీసీసెల్ అధికార ప్రతినిధి చుక్కా ధనంజయయాదవ్ కృషితో 411 ఓట్లు మెజారిటీ రావడంతో ఆనందానికి అవధులు లేకుండా పోయిందని గ్రామస్థులు చెబుతున్నారు. మండలంలో వైసీపీ కంచుకోటలు ఇళ్ళత్తూరు, కాళికాపురం, మాధవరం, ఆలపాకం గ్రామాల్లో సైతం టీడీపీ నేతలు తమ సత్తా చాటుకున్నారు.

## ముద్దాయిలకు జైలు శిక్ష

**విజయపురం, జూన్ 5 ప్రభాతవార్త:**

మండలంలోని జగన్నాథపురంలో 2018ల భూములకు సంబంధించి మోసం చేశారంటూ చెన్నైకి చెందినసంతానకృష్ణ కోర్టును ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కేసును విచారణ నిర్వహించిన నగరి పస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ చీటింగ్‌కు పాల్పడిన ముగ్గురు ముద్దాయిలు ప్రభాకర్‌రాజు, చెంచురాఘవరాజు, లక్ష్మమ్మలకు బుధవారం రెండు సంవత్సరాల 9 నెలల జైలు శిక్ష, జరిమానా విధించినట్టు ఎస్ఐ జయప్ప తెలిపారు.

## పార్టీ కష్టకాలంలో అండగా ఉంటూ నడిపిన . . .

**శ్రీకాళహస్తి,జూన్ 5 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి పట్టు గొమ్మగా ఉండేది. పార్టీ ఆవిర్భావం నుంచి జరిగిన ఎన్నికల్లో ఒకటి రెండు సార్లు తప్ప 2019 వరకు శ్రీకాళహస్తి ప్రజలు తెలుగుదేశం పార్టీకే పట్టం కట్టారు.అయితే 2019 తరువాత నియోజకవర్గంలోని తెలుగుదేశం క్యాడర్ ఎప్పుడూ లేని విధంగా వేధింపులు సాధింపులు ఎదుర్కొన్నారు. పోలీసు కేసుల్లో కూరుకుపోయారు. అయితే పార్టీ కష్టకాలంలో ఉన్నపుడు తాము కన్నీళ్ళు ఎదుర్కొంటూ కూడా పార్టీని వీడలేదు. ఎన్ని వత్తిడులు వచ్చినా, ఎంత ప్రయత్నించినా పార్టీని వీడలేదు.ఈ నేపథ్యంలో పట్టణంలో పార్టీని,పార్టీ ఆదేశాలను, స్థానిక నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాలను అమలు చేయటంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు.ఈ నేపథ్యంలో పార్టీ అధ్యక్షుడుగా జి.విజయకుమార్ నాయుడు నమ్మకంగా ఉన్నారు. 2014 నుంచి కౌన్సిల్‌లో సభ్యుడిగా ఉన్న విజయకుమార్ నాయుడు 2019 తరువాత కూడా పార్టీని వీడలేదు. ఆందోళన కార్యక్రమాలను చేపట్టారు. పోలీసుల కేసులు అన్నా చలించలేదు. ఎన్నికల్లో కూడా కీలకంగా వ్యవహరించారు. ఇక తొట్టంబేడు మండలానికి చెందిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గాలి చలపతి నాయుడు.ఆయన పార్టీలో కీలకంగా ఉంటూ కార్యకర్తలను కాపాడుకుంటూ ముందుకు సాగారు. ఒక దశలో గాలి చలపతి నాయుడు కారు మీద రాళ్ళతో దాడి జరిగినా పట్టుసడలలేదు.పార్టీ కార్యక్రమాలను అమలు చేస్తూ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించారు. ఇక శ్రీకాళహస్తి మండలానికి సంబంధించి చేదోడు వాదోడుగా శ్రీకాళహస్తి మార్కెట్ కమిటి మాజీ ఛైర్మెన్ రంగినేని చెంచయ్యానాయుడు వ్యవహరించారు. ఆయన మీద ఎన్నో పోలీసు కేసులను బనాయించారు.అయినా బొజ్జల కుటుంబాన్ని వీడలేదు. ఇక మరో వర్గం తాటిపర్తి ఈశ్వరరెడ్డి, ఆయన తనయుడు తాటిపర్తి రవీంద్రనాథ్‌రెడ్డిలు పట్టుగా పని చేసారు. ఏర్పేడు మండలంలో పార్టీని నడిపించటంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి వారి గురువారెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు ధనంజయులు నాయుడులు బొజ్జల కుటుంబంతోనే నడిచారు. వారి సేవల్ని బొజ్జల కుటుంబంలో మంచి గుర్తింపు ఉంటుందని భావిస్తున్నారు. మరి వారికి ఎలాంటి ప్రాధాన్యత ఉంటుందో భవిష్యత్తు నిర్ణయించాల్సి ఉంటుంది.

# తిరుపతి డివిజన్

## అమరరాజాలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం

**రేణిగుంట, జూన్ 5 ప్రభాతవార్త:**



రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ అమరరాజా బ్యాటరీస్ కంపెనీ లిమిటెడ్‌లో బుధవారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కోసం సంస్థ ప్రాంగణంలో 1550 మొక్కలను నాటారు. మొక్కలు నాటడం వాటిని పఎంచి పోషించాల్సిన ఆవశ్యకత ఉందని ఎనర్జీ మొబిలిటీ లిమిటెడ్ ఐఎస్‌బీయూ హెడ్ శ్రీనివాసరావు, ఏఎస్‌బీయూ ఆపరేషన్ హెడ్ మునీశ్వర నాయుడు, క్వాలిటీ హెడ్ మురళి అన్నారు. ఉద్యోగస్తులంతా పర్యావరణ పరిరక్షణకు కృషి చేసి భావితరాలకు ప్రాణాధారమైన ఆక్సిజన్ అందించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎస్‌సీ హెడ్ సదాశివన్, సురేష్ కుమార్, సంస్థలో పని చేస్తున్న వివిధ విభాగాల హెడ్‌లు, కార్మికులు, ఉద్యోగులు పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు.

## శ్రీ గంగమ్మకు మొక్కులు చెల్లించుకున్న సోలా మల్లికార్జున్‌రెడ్డి

**రేణిగుంట, జూన్ 5 ప్రభాతవార్త:**



రేణిగుంటలో కొలువుతీరిన శ్రీ గంగమ్మ తల్లికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బొజ్జల సుధీర్‌రెడ్డి అఖండ మెజారిటీతో గెలుపొందినందుకు ఆలయచైర్మన్ సోలా మల్లికార్జున్‌రెడ్డి మొక్కులు చెల్లించుకున్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డి గెలవాలని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని మల్లికార్జున్‌రెడ్డి గంగమ్మతల్లికి మొక్కుకున్నారు. సుధీర్‌రెడ్డి ఎమ్మెల్యే కావడంతో 101 టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో రేణిగుంట పట్టణ తెలుగు యువత నాయకుడు ఎం.జి.రెడ్డి, మాజీ సర్పంచ్‌జ్యోతినారాయణ,మల్లికార్జున్‌రెడ్డి, మిత్ర బృందం, ఎం.జి.రెడ్డి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌కి ఘన స్వాగతం

**నింద్ర, జూన్ 05 ప్రభాతవార్త :**



నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌కి మండల కేంద్రంలో బుధవారం టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తమ అభిమాన నాయకుడు భారీ ఎత్తున ఎమ్మెల్యేగా గెలిపొంది మొట్టమొదటి సారిగా వచ్చిన సందర్భంగా పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే భానుప్రకాష్ మాట్లాడుతూ తన విజయానికి కృషి చేసిన టిడిపి నాయకులు,కార్యకర్తలకు,అభిమానులకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పేరం వెంకటేశ్వరరావు,రాష్ట్ర యస్‌సి సెల్ ఉపాధ్యక్షులు ధశరథ వాసు,నాయకులు గంగధరంనాయుడు,మురళీనాయుడు, పరదేశి,తంగవేలు, ఏబు,భాస్కర్, దేవనేషన్,విజయ్‌కుమార్,బాబుయాదవ్,రఘుయాదవ్,జగన్,మనోహర్‌నాయుడు,రాము,తంగరాజన్,మోహన్‌రెడ్డి,రవినాయుడులు పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణపై విద్యార్థులకు అవగాహన

**నగరి, జూన్ 5 ప్రభాతవార్త:**



పర్యావరణ రక్షణపై విద్యార్థులకు ఎంఈవో శ్రీదేవి అవగాహన కల్పించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ పరిధి చింతలపట్టెడ, వినాయకపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణలో ఆమె మొక్కలను నాటి కలిగే ప్రయోజనాలను విశదీకరించారు. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలను, దాని ఆవశ్యకతలను తెలియజేశారు. ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలను వివరించారు. పిల్లలకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పర్యావరణానికి సంబంధిత వివిధ నినాదాలతో ప్లేకార్డులతో పిల్లలతో కలసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో నమఃశివాయం, పాఠశాల ఉపాధ్యాయులు కె.బాబు, మీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

**నగరి, జూన్ 5 ప్రభాతవార్త:**



బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని మండల విద్యాశాఖ అధికారులు శ్రీదేవి, నమఃశివా యంలు అన్నారు. బుధవారం నగరి పట్టణం లో బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో గల స్వీట్ షాపులు, బట్టల షాపులు, పూల మార్కెట్‌లో గల షాపులను సందర్శించి షాపులో యజమానులకు బాల కార్మికులను పనిలో ఉంచరాదని, బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నమఃశివాయం, సీఆర్పీలు, పార్ట్‌టైం ఇన్‌స్పెక్టర్లు, ఎమ్మార్సీ సిబ్బంది, పుత్తూరు, చిత్తూరు చైల్డ్ లేబర్ అధికారులు కె.హేమాచారి, జగదీష్, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 అధికారి ఎన్.అరుణ, డీసీపీయూపీ మురళి తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**సత్యవేడు, జూన్ 5 ప్రభాతవార్త:**



బుధవారం ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా సత్యవేడు, కదూరు రిజర్వు అడవిలో ఫారెస్టు రేంజ్ అధికారి జి.జయప్రసాదరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. మొక్కలు నాటి సంరక్షించడం మన బాధ్యతని మొక్కలు నాటడం వలన భవిష్యత్‌లో భూమికోతలు అరికట్టవచ్చన్నారు. పర్యావరణంను కాపాడుటకు దోహదం చేస్తాయని తెలిపారు. మన భూమిని మన భవిష్యత్ కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అటవీ సెక్షన్ అధికారి దేవరాజులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేవీబీ పురంలో టీడీపీ సంబరాలు

**కేవీబీ పురం, జూన్ 5 ప్రభాతవార్త:**



తిరుపతిలో మంగళవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ఫలితాల్లో సత్యవేడు ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి ఆదిమూలం విజయకేతనం ఎగురవేయడంతో టీడీపీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు చేశారు. ఆ పార్ట సీనియర్ నేత కేవీబీ పురం మండలం తిమ్మసముద్రం సర్పంచ్ దొరబాబునాయుడు ఆధ్వర్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ కరపారెడ్డి, భారతి, చెంగారెడ్డి, టీడీపీసీనియర్‌నాయకుడు శివరావు, కమిటీ అధ్యక్షులు అమరంబీడు పరందామిరెడ్డి,మాజీఎంపీటీసీమునికృష్ణ,కందస్వామి,కిషోర్‌రెడ్డి,మునస్వామి యాదవ్, రామానుజుల నాయుడు, కేశవులు, గోపినాథరెడ్డి, పవన్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి విజయం చారిత్రాత్మకం

**శ్రీవారి అఖిలాండం వద్ద మొక్కులు తీర్చుకున్న టిడిపి నాయకులు**

**తిరుపతిరూరల్, జూన్ 5 ప్రభాతవార్త:**



రాష్ట్రంలో టిడిపి కూటమి విజయం సాధించిన సందర్భంగా... వెంకటపతినగర్ టిడిపి నాయకులు బుధవారం శ్రీవారి ఆలయ అఖిలాండం వద్ద కొబ్బరి కాయలు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతిరూరల్ వెంకటపతినగర్ టిడిపి అధ్యక్షులు ఉసిరిపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కూటమి విజయం చారిత్రాత్మకమని అన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నాని అనూహ్య విజయం సాధించారని, నాని నాయకత్వంలో చంద్రగిరి ప్రజలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉంటారని తెలిపారు. వెంకటపతినగర్‌లో టిడిపి గెలుపుకు కృషి చేసినవారందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షుడు పాండు, దొరస్వామినాయుడు, కార్యకర్తలు నాగేశ్వరనాయుడు, పెంచలయ్య, సతీష్, దినేష్, సంతోష్, జగదీష్, శివలింగం, కున్ని, మనోజ్, నాని తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి

- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



సూళ్లూరుపేట, జూన్ 5 ప్రభాతవార్త : సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరి సహకారం తీసుకొని అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకెళతానని నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. బుధవారం స్థానిక గంగాప్రసాద్ నివాస గృహంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గంపై అవగాహన పెంచుకున్న తర్వాత ఏ సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలన్న విషయమై తనవంతు కృషి చేస్తానన్నారు. తన తండ్రి ఇక్కడ ఎమ్మెల్యేగా చేసిన అనుభవం ఉండటంతో ఆయన నేతృత్వంలో పనిచేస్తానన్నారు. అలాగే పార్టీలోని పెద్దలు కొండేపాటి గంగాప్రసాద్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి, పార్టీలోని ఇతర నేతల సహకారం తీసుకొని ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని తెలిపారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్‌డిఏ కూటమికి ప్రజలు అఖండ మెజార్టీని చేకూర్చారని, చంద్రబాబునాయుడు, మోడీని చూసి జగన్ పరిపాలన ఏ విధంగా చేయాలో నేర్చుకోవాలని అన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ మాట్లాడుతూ సూళ్లూరు పేట, వెంకటగిరి, గూడూరు, సత్యవేడు నియోజకవర్గాల సమన్వయకర్తగా తనను చంద్రబాబునాయుడు నియమించారని, ఈ నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, తిరుపతి పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి ఎజి కిషోర్, వేమసాని సుబ్రహ్మణయం నాయుడు, కొక్కు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెలవల విజయశ్రీని అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఘనంగా సన్మానించి సంబరాలు చేసుకున్నారు.

## నగరిలో ఎమ్మెల్యే భానుప్రకాష్‌కి ఘన స్వాగతం



నగరి, జూన్ 5 ప్రభాతవార్త: నగరి ప్రజల ఆశీస్సులతో భారీ మెజారిటీతో గెలుపొందిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కి నగరి పట్టణ, రూరల్ ప్రజలు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**మా తల్లిదండ్రులు జన్మనిస్తే నగరి ప్రజలు రాజకీయ జీవితానిచ్చారు : ఎమ్మెల్యే**

మా తల్లి దండ్రులు జన్మనిస్తే నగరి పట్టణ ప్రజలు నాకు రాజకీయ జీవితానిచ్చారని నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. నగరి పట్టణంలో బుధవారం ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన గాలి భానుప్రకాష్ విజయాన్ని పురస్కరించుకుని సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తండ్రి దివంగత నేత మాజీ మంత్రి ముద్దుకృష్ణమ నాయుడు ప్రజా నాయకుడిగా, ప్రజల పాలిట పెన్నిదిగా, ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారని మీ ఆదర అభిమానాలను చూస్తేనే తెలుస్తుందన్నారు. ఆయన వారసుడిగా నా రాజకీయ అరంగేట్రానికి 45 వేల భారీ మెజారిటీతో గెలిపించిన మీ అందరికి నా జీవితాంతం రుణపడి ఉంటానని, ప్రజాసేవకే అంకితమవుతాన్ని కార్యకర్తల హర్షద్వానాల మధ్య తెలియజేశారు.

## అమ్మవారి పాదాల చెంత చంద్రబాబు డిక్లరేషన్

**శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయంలో ఎమ్మెల్సీపూజలు-కార్యకర్తలచే భారీ ర్యాలీ !!**





కుప్పం, జూన్ 5 ప్రభాతవార్త : జిల్లాలో ప్రసిద్ధి చెందిన కుప్పం శ్రీ తిరుపతి గ ంగమ్మ ఆలయంలో బుధవారం ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గెలుపు డిక్లరేషన్ ఫామ్‌ను అమ్మవారి పాదాల చెంత ఉంచి పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయం వద్ద నుంచి పార్టీ కార్యకర్తలు, నేతలు భారీ జోష్‌లో ర్యాలీ నిర్వహించారు. అడుగడుగునా టపాకాయలు పెద్ద ఎత్తున కాల్చి సంబరాలు జరుపుకున్నారు. జై బాబు జైజై బాబు అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ పట్టణంలోని బస్టాండులో ఉన్న రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్, దివంగత సిఎం ఎన్టీఆర్ విగ్రహాలకు పూజలు చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంతకుముందు ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్‌ను పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, రాష్ట్ర నేతలు డా॥ సురేష్‌బాబు, గోపీనాథ్, శాంతారాం, కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, నేతలు బాబు, విశ్వనాథనాయుడు, రవి, కన్నన్, ఆరు ్మగం, మంజు, శ్యామ్, అప్పు, వాసు, అనసూయ, వసంతమ్మ, సుగుణమ్మ, తిరుమగళ్, జనసేన డా॥ నరేష్, బిజెపి శివశంకర్, పిఎస్ సతీష్, హర్ష ధర్మతేజ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## విజయం ప్రజలకే అంకితం: ఎమ్మెల్యే కోనేటి



నారాయణవనం, జూన్ 5 ప్రభాతవార్త: నారాయణవనం మండల ప్రజలకు పెత్తందారుల అహంకా రానికి మధ్య జరిగిన ఈ ఎన్నికల్లో అంతిమంగా ప్రజలే గెలిచారని, ఈ విజయం ప్రజలకే అంకితం అని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. నారాయణవనం మండలంలోని హరి ఫంక్షన్ హాలు వద్ద బుధవారం పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆయనను కలసి అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో పెత్తందారుల వ్యవస్థ ఉండకూడదని తాను పోరాటం చేశానే తప్ప, తన స్వార్థం కోసం కాదన్నారు. మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గంలో ఇసుక గ్రావెల్‌లో దోచుకున్న వేల కోట్ల రూపాయలతో డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ చేసి తన గెలుపును అడ్డుకోవాలని కుటీల ప్రయత్నాలు చేశారని విమర్శించారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో చిచ్చుపెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు చూశారని ఆరోపించారు. ఈ క్రమంలో టీడీపీలోని నాయకులు కొందరు పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిసి కూడా అధినేత చంద్రబాబు ఆశయాలకు విరుద్ధంగా ఇండిపెండెంట్ అభ్యర్థులతో కుమ్మకు కావడం బాధాకరమన్నారు. తనను అభిమానించి ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జలచే శివయ్యకు పూజలు, నిత్యాన్నదాన పరిశీలన





శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త : మహిమాన్వితుడు భోళాశంకరుడు. నమ్మి భక్తితో మోకరిల్లిన వారికి వరాలివ్వటం ఆయనకు అలవాటు. ఈ నేపథ్యంలోనే బొజ్జల కుటుంబం ఏ పని చేయాలన్నా, కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలన్నా మొదట ఆలయంలోని అంజంజి వినాయకునికి పూజలు జరిపి ఆలయంలో వెలసిన వాయులింగేశ్వరుని దర్శించుకొని చేపట్టటం ఆనవాయితి. ఆ ఆనవాయితినే తన తనయునికి కూడా బొజ్జల బృందమ్మ నేర్పారు. శ్రీకాళహస్తి శాసనసభ్యుడుగా పోటీ చేసి గెలిచి డిక్లేరేషన్ ఫారాన్ని తీసుకున్న బొజ్జల సుధీర్‌రెడ్డి బుధవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి వాయు లింగేశ్వరుని దర్శించుకున్నారు. ఆయనతో పాటు బొజ్జల బృందమ్మ, సతీమణి బొజ్జల రిషితారెడ్డి తన కుటుంబసభ్యులు ఉన్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఒ ఎస్ వి నాగేశ్వరరావు సారధ్యంలో స్వాగతం ఏర్పాటు చేసారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, వేదపండితులు, ఆలయ సిఎస్ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్‌లు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి ఇఒ తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను, స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను అందించారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం సుధీర్‌రెడ్డి భక్తుల మన్ననలను పొందుతున్న నిత్యాన్నదాన పథకంలో భోజనాలను రుచి చూసారు. భక్తులను భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంఠా రమేష్, మాజీ కౌన్సిలర్ దుర్గా ప్రసాద్, బిజెప్రసాద్, పార్టీకి చెందిన రమేష్, మాజీ కౌన్సిలర్స్, పార్టీ ప్రముఖులు ఉన్నారు.

**అధికారులు,సిబ్బందితో సమావేశం:**

శ్రీకాళహస్తి నియోజకవర్గం అంటే ప్రజలకు ముందు కనబడేది శ్రీకాళహస్తీశ్వరాలయం. పరిపాలనలో ఇది ఎంతో కీలకం. ఇక్కడ పరిపాలనా ప్రభావం ఎక్కువ ఉంటుంది. ఈ నేపథ్యంలో బుధవారం బొజ్జల సుధీర్‌రెడ్డి పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో ఆలయ ఇఒ ఎస్‌వి నాగేశ్వరరావు, డెప్యూటీ ఇఒ ఏకాంబరం, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ఎఇఒలు హేమామాలిని, లోకేష్‌రెడ్డి, ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మీరు మంచిగా పరిపాలిస్తే మాకు మంచిపేరు వస్తుంది. ఎవరికి వారు వారి బాధ్యతలను జవాబుదారితనంతో నిర్వహించాలన్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా పరిపాలన సాగాలని అందుకు సహాకరించాలని పిలుపు నిచ్చినట్లు సమాచారం.

## సత్యవేడులో టీడీపీ విజయోత్సవ సంబరాలు



సత్యవేడు, జూన్ 5 ప్రభాతవార్త: తిరుపతిలో మంగళవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ఫలితాల్లో సత్యవేడు ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి ఆదిమూలం విజయ కేతనం ఎగురవేయడంతో టీడీపీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఇందులో భాగంగా బుధవారం సత్యవేడు పట్టణం గాంధీ రోడ్డు గంగమిట్ట వద్ద పలువురు పార్టీ శ్రేణులు గంగమ్మకు మొక్కులు తీర్చుకున్నారు. ఈ నేపథ్యంలో ముదిరాజ్ సేవా సంఘం మండల అధ్యక్షుడు మురళి(చికెన్ చిన్న) ఆధ్వర్యంలో బలిజ సంఘం నాయకులు బాల మురళీకృష్ణ, నరసరాజు అగ్రహారం సర్పంచ్ బాలాజీ, లక్ష్మీనారాయణ, గురు, గణేష్, మనీ, తులసి తదితరుల సమక్షంలో గంగమ్మకు 1001 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. కోనేటి ఆదిమూలం గెలుపుకు పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సేవా సంఘం మండల అధ్యక్షులు మురళి మాట్లాడుతూ గతంలో ఐదేళ్ళలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. ఎమ్మెల్యే ఆదిమూలం విజయం సాధించడం వల్ల ఇకపై నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. ఆదిమూలం గెలిస్తే సదవాలమ్మకు పొంగలు పెడతామని చెప్పిన మాట ప్రకారం త్వరలోనే అమ్మవారి గుడి వద్ద పెద్ద ఎత్తున అన్నదానం చేస్తామన్నారు.

## శ్రీసిటీలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**పరాగ సంపర్కంలో తేనెటీగల కీలకపాత్రపై ప్రత్యేక ప్రదర్శన**



సత్యవేడు, జూన్ 5 ప్రభాతవార్త: పర్యావరణ హిత ప్రమాణాలతో సుస్థిర అభివృద్ధి దిశగా పయనిస్తున్న శ్రీసిటీలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీసిటీ ఉద్యానవన విభాగ అధికారి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన సత్యవేడు అటవీశాఖ రేంజ్ అధికారి జి.జయప్రసాదరావు, చెన్నైకి చెందిన ప్రముఖ ఏపీ కల్చరిస్ట్ ప్రొఫెసర్ విలియం జేమ్స్ స్థానిక నర్సరీ ఆవరణలో తలపెట్టిన ఉమ్మడి మొక్కలునాటే కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫారెస్టు రేంజ్ అధికారి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు తగు కార్యాచరణ రూపొందించేందుకు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీసిటీ చేపట్టిన హరితహిత చర్యలను అభినందిస్తూ శ్రీసిటీ పరిశ్రమలు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు దీనికి సహకరించాలని కోరారు. పర్యావరణ, పరాగ సంపర్కంలో తేనె టీగల కీలక పాత్ర గురించి ప్రొఫెసర్ విలియం జేమ్స్ వివరించారు.

## చంద్రగిరి ప్రజలకు...నా చివరి శ్వాస వరకు సేవలు అందిస్తా

-చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



తిరుపతిరూరల్, జూన్ 5 ప్రభాతవార్త: చారిత్రాత్మక విజయాన్ని అందించిన చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు సర్వదా ఋణపడి ఉంటానని, నా తుది శ్వాస వరకు వారికి సేవలు అందిస్తానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (పులివర్తి నాని) ఒక ప్రకటనలో తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు, విజనరీ లీడర్ నారా చంద్రబాబునాయుడు...తనపై నమ్మకంతో రెండోసారి ఎమమ్మెల్యే అవకాశం కల్పించారని... వెన్ను తట్టి ప్రోత్సహించిన యువనేత నారా లోకేష్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో అవినీతి, అరాచకాలకు ఛరమగీతం పాడతానని తెలిపారు. ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తానని తెలిపారు.

## పులివర్తి నానికి శుభాకాంక్షలు తెలిపిన సైకం



తిరుపతిరూరల్, జూన్ 5 ప్రభాతవార్త: చంద్రగిరి ఎమ్మెల్యేగా విజయం సాధించిన పులివర్తి నానికి రాష్ట్ర సివిల్ సప్లయ్ మాజీ ఛైర్మన్ సైకం జయచంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సైకం జయచంద్రారెడ్డి బుధవారం రఘునాథ్ రిసార్ట్స్‌లోని ఎమ్మెల్యే పులివర్తి నాని స్వగృహానికి చేరుకుని, పుష్ప గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేసారు. పులివర్తి నాని నమ్మకం, విశ్వాసంతో కనివిని ఎరుగని రీతిలో చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు తీర్పు ఇచ్చారని తెలిపారు. నాని నాయకత్వంలో చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉంటారని తెలిపారు.

## కూటమి విజయంతో కొబ్బరికాయల మొక్కులు



తిరుమల, జూన్ 5ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో అభిమానులు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి మొక్కులు తీర్చుకున్నారు. తిరుపతి రూరల్ టిడిపి నాయకులు బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆలయం ఎదురుగా అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. తిరుపతి రూరల్ వెంకటపతినగర్ అధ్యక్షుడు శ్రీనివాసులు, తెలుగుయువత అధ్యక్షుడు పాండు, దొరస్వామినాయుడు, కార్యకర్తలు శివలింగంచ కున్ని, మనోజ్, నాని, సతీస్, దినేశ్, నాగేశ్వరనాయుడు, పెంచలయ్య తదితరులు పాల్గోన్నారు.

## ఎన్‌డిఏ కూటమి విజయంతో తిరుపతిలో సంబరాలు



తిరుపతి, జూన్ 5ప్రభాతవార్త: దేశంలోనే గాక రాష్ట్రం లోనూ ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులు విజయం సాదించి, దేశంలో మరోసారి ప్రధానిగా మోదీ రావడంపట్ల కూటమి పార్టీల నేతలు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం తిరుపతి లోని తీర్థకట్టవీధిలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అరుగోళం ప్రభాకర్‌రెడ్డి, సింగంశెట్టి సుబ్బరామయ్య, గుండాల గోపీనాథరెడ్డి, సురేంద్రరాజు, తొండమనాటి సుబ్రమమణ్యంరెడ్డి, సరితా నాగరాజు, గుత్తానాగరాజు రాయల్ స్వీట్లు పంచుకున్నారు. మోదీ నాయకత్వంలో, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు పాలనలో ప్రజలకు అంతా మంచి జరుగుతుందని తెలిపారు.

## పార్టీ అధినేతలను కలసిన సుగుణమ్మ



తిరుపతిలో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపు అనంతరం రాష్ట్రంలో టిడిపి భారీ మెజార్టీతో గెలవడంతో తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, కీర్తి ఇద్దరూ అధినేతలను కలిశారు. బుధవారం ఉదయం ఉండవల్లిలోని చంద్రబాబు నాయుడు నివాసంలో సుగుణమ్మ చంద్రబాబును, లోకేశ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ప్రభాతవార్త-తిరుపతి

## ఊరందూరులో అభినందన సంబరాలు



శ్రీకాళహస్తి రూరల్, జూన్ 5 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గంకు జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయం సాధించారు. మంగళవారం సాయంత్రం వరకు కౌంటింగ్‌కేంద్రంలో బొజ్జల సుదీర్‌రెడ్డి ఉన్నారు. అక్కడ డిక్లేరేషన్ ఫారం తీసుకొని రాత్రి ఇంటికి చేరారు. బుధవారం ఉదయం నుంచి ఊరందూరు గ్రామంలో అభినందన వెల్లువగా మారింది. అంతేకాక సందడే సందడి అన్నట్లు మారింది. ఉదయం 6 గంటల నుంచే ఊరందూరు గ్రామంలో ఇంటి వద్ద నియోజకవర్గం నుంచి ప్రజలు, అభిమానులు గుమిగూడారు. ఓ వైపు సుధీర్‌రెడ్డి తల్లి బృందమ్మ, మరో వైపు సతీమణి బొజ్జల రిషితారెడ్డిలను కలసి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాక అభినందనలు తెలపటానికి క్యూకట్టారు. ఉదయం మొదట మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు తన అనుచరులతో కలసి ఊరందూరు గ్రామంలోని సుధీర్‌రెడ్డి ఇంటికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు దుశ్శాలువను కప్పి సత్కరించారు. ఆయనతో పాటు మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు నారాయణ యాదవ్, ఎస్‌సివి దిలిప్, ఎస్‌సివి కిరణ్, యువత నాయకుడు సత్రవాడ ప్రవీణ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యాల పార్థసారధి ఉన్నారు. కాగా తిరుపతి జిల్లా పార్లమెంటు అధ్యక్షుడు నరసింహాయాదవ్, రాష్ట్ర మీడియా ప్రతినిధి శ్రీధర్ వర్మలు సుధీర్‌రెడ్డి దంపతులను కలసి సత్కరించారు. అభినందించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఊరందూరు గ్రామంలో సందడే సందడి అన్నట్లు మారింది. అభినందనలు తెలపటానికి వచ్చిన వారిని బొజ్జల కుటుంబసభ్యులు ఎంతో ఆప్యాయతగా పలకరిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## సమయ పాలనకూడా లేదా? గోశాలకు పంపండి:

శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త : సమయ పాలన లేదా? సమావేశం ఎన్ని గంటలకు? మీరు ఎప్పుడు వస్తున్నారు? జవాబుదారి తనం లేకుండా వ్యవహారించే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోండి, ఎఇఒను లోబావిలోని గోశాలకు పంపండని, ఓ ఉద్యోగిని నీ స్థాయిని గుర్తించుకొని పని చేయాలంటూ కొత్తగా ఎంపికైన శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి బుధవారం ఆలయ అధికారుల పరిచయ సభలో సూచించారు. బుధవారం ఆయన స్వామి అమ్మవార్లను దర్శించుకున్న తరువాత కొంత సేపు సమావేశం హాలులో సుధీర్‌రెడ్డి ముక్కుసూటిగా మాట్లాడారు. క్రమశిక్షణ, పారదర్శకత ఎంతో అవసరమని సూచించారు. దళారీ వ్యవస్థ లేకుండా చేయాలన్నారు.

**విచారణ జరపండి:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన భోళాశంకరుడు మహిమాన్వితుడు. ఇక్కడ ఎవరైనా సమానులే. అంతేకాక ఇక్కడ సమయ పాలన ఎంతో అవసరం. అయితే మంగళవారం ఉదయం గోపూజలు కూడా చేయకుండా ఆలయం శుద్ధి చేయకనే దర్శనాలకు ఎలా అనుమతించారు? ఈ సంఘటనకు సంబంధించి సమగ్ర విచారణ జరపాలని సిసి కెమెరాలను పరిశీలించాలని సమావేశంలో సుధీర్‌రెడ్డి ఆదేశించినట్లు సమాచారం. అయితే ఈ సమావేశానికి ఎవ్వరిని అనుమతించలేదు. ఇన్‌కెమెరా మీటింగ్‌గా నిర్వహించారు. ఆలయాధికారులు, ఎఇఒలు, సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

## ప్రజల తీర్పును గౌరవిస్తున్నా...కిలివేటి

నాయుడుపేట టౌన్, జూన్ 5 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తానని సూళ్ళూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. బుదవారం ఆయన నివాసంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి విలేఖర్లు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లడుతూ ఎన్నికల సమయంలో తనకు సహకరించిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎంతగానో రుణపడి ఉంటానని తెలిపారు. గత పదిసంవత్సరాల నుండి సూళ్ళూరుపేట నియోజకవర్గ అబివృద్ధికి తనవంతు కృషిచేశానన్నారు. సార్వత్రిక ఎన్నికల పలితాల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూనన్నారు. నేటి నుండి ప్రజల సమస్యలకై పోరాటం చేస్తూ నియోజకవర్గ అబివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఈసమావేశంలో ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు, అబిమానులు ఉన్నారు.

## కుప్పం రెస్కోపై సిబిసిఐడి విచారణ చేయిస్తాం

**- ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ - భరత్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలి**

**- కుప్పానికి ప్రత్యేక మేనిఫెస్టో అమలు చేస్తాం !!**



కుప్పం, జూన్ 5 ప్రభాతవార్త : కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థలో జరిగిన అక్రమాలపై సిబిసిఐడి విచారణ చేయిస్తామని ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడారు. రెస్కోలో ఛైర్మన్ నుంచి కింది స్థాయి ఉద్యోగుల వరకు చేసిన అక్రమాలపై విచారించి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత రెస్కో ఎండి ప్రభాకర్ రిజైన్ చేసి వెళ్లిపోవాలన్నారు. కుప్పంలో చంద్రబాబు ఓడితే తాను కుప్పం వదిలివెళ్లిపోతానని సవాల్ విసిరానని ఆ సవాల్ స్వీకరించే దమ్ము ఎమ్మెల్సీ భరత్‌కు లేదన్నారు. భరత్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కుప్పం మున్సిపల్ పరిధిలో బిల్లుల చెల్లింపు, ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ అక్రమాలు వెలికి తీస్తామన్నారు. చంద్రబాబు కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ కుప్పంలో చంద్రబాబు నాయుడును గతంలో వైకాపా నేతలు అడ్డుకోవడం దారుణమన్నారు. మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, రాష్ట్ర నేతలు డా॥ సురేష్‌బాబు, గోపీనాథ్, శాంతారాం, కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, నేతలు బాబు, విశ్వనాథనాయుడు, రవి, కన్నన్, ఆరు ్మగం, మంజు, అప్పు, శ్యామ్, వాసు, అనసూయ, వసంతమ్మ, సుగుణమ్మ, జనసేన డా॥ నరేష్, బిజెపి శివశంకర్, పిఎస్ సతీష్, హర్ష ధర్మతేజ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందించిన కోలా



శ్రీకాళహస్తి, జూన్ 5 ప్రభాతవార్త : రాష్ట్రానికి కాబోయే నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడును డిల్లీలో జరిగిన ఎన్డీఏ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా చంద్రబాబునాయుడు కోలా.ఆనంద్‌ను విజయంలో కీలకపాత్ర పోషించినందుకు అభినందించారు. త్వరలోనే కోలాకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపినట్లు వివరించారు.

## నారా లోకేష్‌ను కలిసిన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి



తిరుపతి కార్పొరేషన్, జూన్ 5 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అమరావతిలో కలిశారు. మంగళగిరి నుంచి భారీ మెజారిటీతో గెలిచిన లోకేష్‌ను ఆరణి శ్రీనివాసులు దుశ్శాలువతో సత్కరించారు. తిరుపతి నుంచి ఘన విజయం సాధించిన ఆరణి శ్రీనివాసులను లోకేష్ అభినందించారు. తిరుపతి అభివృద్ధికి అన్ని విధాలా ప్రభుత్వం సహకరిస్తుందని నారా లోకేష్ ఆరణి శ్రీనివాసులకు భరోసా ఇచ్చారు. ఆరణి మధన్, ఆరణి జగన్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

## మహా " మష్రూమ్ "...!

-అబ్బుర పరుస్తున్న పుట్టగొడుగు



చౌడేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త : పుట్టగొడుగులు (మష్రూమ్) అంటేనే అందరికీ నోరూరుతుంది... అలాంటి పుట్టగొడుగు అతిపెద్దగా వుంటే మరింతగా ఆస్వాదిస్తాం... మండలంలోని కాగతి పంచాయతీ కరణంవారిపల్లి రాజేంద్ర పొలంలో ఓ చోట పెద్దగావున్న పుట్టగొడుగు కనిపించింది. సాధారణంగా పుట్టగొడుగులు కిలో కంటే పెద్దవిగా వుండవు. అలాంటిది రాజేంద్ర కంటపడ్డ పుట్టగొడుగు 2.5కిలోల బరువుండి అందరినీ ఆశ్చర్య పరచుతోంది. నాటీ మష్రూమ్ కావడంతో దాన్ని తినేందుకు ఆసక్తి కనబరచారు.